వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, నవంబరు 18, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అల్‌ఫలా యూనివర్సిటీపై ఈడీ దాడులు

ఢిల్లీ: ఎర్రకోట పేలుడు కేసులో అల్‌ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. యూనివర్సిటీకి అందుతున్న నిధులపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విశ్వవిద్యాలయానికి, నిషేధిత ఉగ్రవాద సంస్థలకు మధ్య ఉన్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీల చిట్టాను ఛేదించే లక్ష్యంతో ఢిల్లీ, ఫరీదాబాద్‌లలో ఏకకాలంలో 25 వేర్వేరు ప్రాంతాల్లో ఈడీ బృందాలు మెరుపుదాడులు నిర్వహించాయి. అల్‌ఫలా విశ్వవిద్యాలయం యజమానులు, సంబంధిత వ్యక్తులపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కేసు నమోదు చేసింది. విశ్వవిద్యాలయం ఆర్థిక లావాదేవీలు, ఫీజుల వసూళ్లు, నిధుల మళ్లింపు తదితర అంశాలపై దర్యాప్తు సంస్థ లోతుగా విచారణ జరుపుతోంది. ఈ దాడులలో కీలకమైన పత్రాలు, డిజిటల్ ఆధారాలు, ఆర్థిక వివరాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మరోవైపు హమాస్ తరహాలో డ్రోన్ ఆయుధాలతో దాడులకు ఉగ్రవాదుల ప్లాన్ చేశారని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది.

# సౌదీలో ఘోరం

## ఉమ్రా బృందం ప్రయాణిస్తున్న బస్సుకు ఆయిల్ ట్యాంకర్ ఢీ.. 45మంది మృతి

- హైదరాబాద్ నుంచి వెళ్లినవారికి ఘోరం
- మంటల్లో ఒకరే బ్రతికి బయటపడటం
- ఒకే కుటుంబంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం
- మృతదేహాలు జెడ్డా ఆసుపత్రులకు తరలింపు
- భారత రాయబారి సహాయక చర్యలు
- తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక సాయం ప్రకటింపు





సౌదీ అరేబియాలో మక్కా-మదీనా హైవేపై భారతీయులకు సంబంధించిన ఒక భయానక ప్రమాదం చోటు చేసుకుని దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి ఉమ్రా కోసం బయలుదేరిన గుంపు ప్రయాణిస్తున్న కోచ్ వాహనాన్ని వేగంగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో భారీగా అగ్ని చెలరేగి, అందులో ఉన్న దాదాపు మొత్తం యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తెల్లవారుజామున సంభవించడమే కాక, తీవ్రంగా దహనం కావడంతో వారిని రక్షించే అవకాశం లేకుండాపోయింది. బస్సు రహదారి పక్కన ఆగి ఉండగా, ఇంధనాన్ని మోసే భారీ వాహనం అదుపు కోల్పోయి నేరుగా దానిని ఢీకొట్టిందని స్థానికంగా తెలిసిన వివరాలు చెబుతున్నాయి. ఢీకొనడం జరిగిన వెంటనే పేలుడు మోగి మంటలు అత్యంత వేగంగా వ్యాప్తి చెందడంతో ప్రయాణికులు బయటకు రావడానికి వీలవలేదు. అక్కడి నుంచి బ్రతికి బయటపడింది డ్రైవర్ సమీపంలోని సీటులో ఉన్న అబ్దుల్ షోయబ్ మాత్రమేనని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

**ఒక కుటుంబానికి పెద్ద విషాదం**

ఈ ఘటనలో మరణించిన వారిలో ఒకేచోట నివసించే పెద్ద కుటుంబానికి చెందిన పద్దెనిమిది మంది ఉండటం హృదయ విదారకంగా మారింది. వీరిలో వృద్ధులు, యువతులు, చిన్నారులు సహా అనేక మంది ఉన్నారు. వారి శరీరాలను

(మిగతా 2వ పేజీలో)




## గిగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక చట్టానికి
# మంత్రివర్గం ఆమోదం

- రిజిస్ట్రేషన్, సంక్షేమం, భద్రత కోసం కొత్త యాక్ట్
- భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీ అమలు
- దేశంలోనే తొలి సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం దిశగా తెలంగాణ
- 3%-%4 లక్షల గిగ్ కార్మికులకు రక్షణ కవచం
- ప్లాట్‌ఫారమ్ కమిషన్లపై పర్యవేక్షణ వ్యవస్థ

హైదరాబాద్: గిగ్ మరియు ప్లాట్‌ఫారం ఆధారిత కార్మికుల సంక్షేమం, భద్రతను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'తెలంగాణ ప్లాట్‌ఫారం బేస్డ్ గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్) యాక్ట్ 2025' ముసాయిదాకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెల్లడించారు. కేబినెట్ సమావేశం అనంతరం సచివాలయంలో మాట్లాడిన ఆయన, గతంలో (మిగతా 2వ పేజీలో)

## నెలాఖరులోగా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్




# ఖైరతాబాద్ పోలింగ్‌కు రెడీ




**హైదరాబాద్, నవంబర్ 17, (వాయిస్ టుడే)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుతో వచ్చిన ఉత్సాహంతో మరో ఉప ఎన్నికతో పార్టీ గ్రాఫ్ ను మరింత పెంచాలన్న యోచనలో ఉన్నారు. ఈరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ లు పార్టీ పెద్దలను కలసి అనుమతి తీసుకునే అవకాశాలున్నాయి. ప్రధానంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. దానం నాగేందర్ పై ఇప్పటికే అనర్హత వేటు కత్తి వేలాడుతుంది. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు చేరువైనా దానం నాగేందర్ ది మాత్రం ప్రత్యేక కేసుగా చూడాలి. ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. అందుకే ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమని దాదాపు తేలిపోయింది. దీంతో దానం నాగేందర్ కూడా ముందుగానే రాజీనామా చేసి తిరిగి ఉప ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. ఖైరతాబాద్ నుంచి... అనుకోకుండా వచ్చిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయం సాధించడంతో ఇక దానం నాగేందర్ కూడా త్వరలోనే రాజీనామా చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. స్పీకర్ అనర్హత వేటు వేయకముందే ముందుగా తన పదవికి రాజీనామా చేయాలని, స్పీకర్ వెంటనే ఆమోదిస్తే మరో ఆరు నెలల్లో ఉప ఎన్నిక జరుగుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. అందుకే పార్టీ ఢిల్లీ నాయకత్వం సూచనలను కూడా పరిగణనలోకి

(మిగతా 2వ పేజీలో)



# నవీన్ యాదవ్‌కు కీలక పదవి...

**హైదరాబాద్, నవంబర్ 17, (వాయిస్ టుడే)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన నవీన్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కీలక పదవి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ విప్ పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలతో పాటు, యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలనేది కాంగ్రెస్ వ్యూహం. ఈ పదవితో నవీన్ యాదవ్ పలుకుబడి పెరిగి, గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతం అవుతుందని అంచనా. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలకమైన పదవిని కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయనకు ప్రభుత్వ విప్ పదవిని ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రభుత్వ విప్ పదవి రాష్ట్ర మంత్రి హోదాకు సమానమైన గౌరవాన్ని, అధికారాలను కలిగి ఉంటుంది. ప్రభుత్వ విప్ పదవికి నవీన్ యాదవ్‌ను ఎంపిక చేయడానికి ప్రధానంగా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలే కారణమని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వంలో ప్రస్తుతం ముగ్గురు విప్‌లు ఉన్నారు. మరో నలుగురిని నియమించుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంది. ఈ ఖాళీలలో ఒకదాన్ని నవీన్ యాదవ్‌కు కేటాయించడం ద్వారా పలు రాజకీయ లక్ష్యాలను చేరుకోవాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో హైదరాబాద్ జిల్లా నుంచి అజారుద్దీన్‌ను మంత్రిగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఒకే జిల్లా నుంచి మరో మంత్రి పదవి ఇవ్వడం సాధ్యం కాదని నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్ అధిష్టానం.. విప్ పదవి ద్వారా మంత్రి స్థాయి హోదాను అందించేందుకు గ్రీన్ సిగ్నల్

(మిగతా 2వ పేజీలో)

# మావోయిస్టు పార్టీకి మరో భారీ దెబ్బ

## లొంగుబాటలో ఆజాద్, రమేష్ - కంకణాల రాజిరెడ్డి కూడా ?



**హైదరాబాద్, నవంబర్ 17, (వాయిస్ టుడే)**

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ దెబ్బ తగిలే సూచనలు కనిపిసతున్నాయి. నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) - సిపిఐ(మా) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న , డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేష్‌తో పాటు వారి క్యాడర్ 20 మంది లొంగిపోతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ సరెండర్ వచ్చే వారం రోజుల్లో జరిగే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ పోలీసులు 'ఆపరేషన్ చెయుత' పేరుతో లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నారు. 2025లో ఇప్పటికే 427 మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో సీనియర్ నేతలు కూడా ఉన్నారని డీజీపీ బి. శివధర్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు జిల్లా మొద్దుల గూడెం గ్రామానికి చెందిన వారు. 1995 నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు (బీకేజీ-ఏఎస్ఆర్) డివిజన్ కమిటీ మాజీ కార్యదర్శి. రాష్ట్ర కమిటీ సెక్రటరీ హరిభుషణ్ మరణం తర్వాత లీడర్‌షిప్ పోటీలోఉన్నారు. కానీ బాదే చొక్క రావు అలియాస్ దామోదర్ సెక్రటరీగా ఎదిగారు. అతని తలపై రూ. 20 లక్షల

(మిగతా 2వ పేజీలో)



## ఐబొమ్మ నిలిపివేతతో పైరసీ, బెట్టింగ్ ముఠాలకు చెక్

### ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టుతో గుట్టు రట్టయిన అక్రమ జాలం

# నవీన్‌యాదవ్‌కు కీలక పదవి...



ఇచ్చినట్లు తెలుస్తోంది.నవీన్ యాదవ్ బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన వారు కావడం ముఖ్యమైన అంశం. బీసీల కు పాలనలో తగిన ప్రాధాన్యం ఇస్తు న్నామని సందేశం ఇవ్వడానికి ముఖ్య మంత్రి ఈ నిర్ణయానికి మొగ్గు చూపు తున్నట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో యాదవ సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో ఉండటం కూడా మరో కారణంగా తెలుస్తోంది. ఇంతకాలం గ్రేటర్ పరిధి నుంచి ఆ సామాజిక వర్గానికి చెందిన బలమైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో లేరు. ఇప్పుడు నవీన్ యాదవ్ విజయం సాధించి, ఎమ్మెల్యేగా ఎన్నికవడం ద్వారా ఆయనకు విప్ పదవి ఇవ్వడం వల్ల యాదవ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీలో అత్యధిక ప్రాధాన్యం దక్కినట్లు అవుతుంది. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, భవిష్యత్తు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని యాదవ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడానికి ఈ నిర్ణయం వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని అధిష్టానం అంచనా వేస్తోంది.ప్రభుత్వ విప్ హోదా కేవలం శాసనసభ వ్యవహారాలకే పరిమితం కాదు. ఈ హోదాతో నవీన్ యాదవ్‌కు నగరంలోని ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో నేరుగా సమావేశాలు నిర్వహించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, విప్ హోదాకు ఉండే అధికారం, అధికారిక వాహనం, కార్యాలయం, ఇతర ప్రోటోకాల్ సౌకర్యాలు నగరంలో ఆయన పలుకుబడిని పెంచుతాయి. ఈ పదవి ద్వారా నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు, యాదవ సామాజిక వర్గంతో కాంగ్రెస్ బంధాన్ని పటిష్టం చేసేందుకు వీలుంటుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి నిర్ణయంపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

**ఓటమి నుంచి పాఠాలు**

4 సార్లు ఓడిపోయినా.. పోరాటం ఆపలేదు. మళ్లీ బరిలో నిలిచాడు. కసిగా పోరాడి, గెలిచాడు. ఆయనే నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించడం నుంచి.. 25 వేల మెజార్టీతో గెలిచే వరకూ ప్రతిదీ పోరాటమే. 16 ఏళ్ల రాజకీయ జీవితంలో 4 వరుస ఓటములు ఎదర్కొన్నారు నవీన్ యాదవ్. అయినా.. రాజకీయాలను విడిచిపెట్టలేదు. ఓటములనే ఒక్కొక్క మెట్టుగా చేసుకొని చివరికి అనుకున్నది సాధించారు. తెలంగాణ అసెంబ్లీలో గర్వంగా అడుగుపెట్టనున్నారు. వల్లాల నవీన్ యాదవ్ 1983 నవంబర్ 17న చిన్న శ్రీశైలం యాదవ్, భారతి దంపతులకు జన్మించారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో పెరిగారు. ఆర్కిటెక్చర్ విభాగంలో బీ.ఆర్క్. పూర్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ జీవితంలో పైకెదిగారు. నవీన్ యాదవ్‌కు భార్య వర్ష, కుమారుడు అన్ష్ యాదవ్ ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎదుగుతూనే.. రాజకీయాల్లో ప్రవేశించారు నవీన్ యాదవ్. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇదే సమయంలో 'నవ యువ' ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ప్రజా సేవ చేస్తూ.. గుర్తింపు పొందారు. తనకు అండగా నిలిచిన వారి కోసం ఎంత దూరమైనా వెళ్తారనే పేరు సంపాదించారు. అదే ఈరోజు ఆయన గెలుపుకు కారణమైంది. దీనికి తోడు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు.. భారీ మెజార్టీ సాధించేందుకు దోహదపడ్డాయి. నవీన్ యాదవ్.. రాజకీయ అరంగేట్రమే ఓ సంచలనం. ఆయన తొలిసారిగా 2009లో ఎంఐఎం పార్టీ నుంచి యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేశారు. ముస్లింల పార్టీగా పేరున్న మజ్లిస్ పార్టీ నుంచి ఒక హిందూ అభ్యర్థిగా బరిలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, టీడీపీ అభ్యర్థి మురళీ గౌడ్ చేతిలో ఆ ఎన్నికలో ఓటమి పాలయ్యారు. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు నవీన్ యాదవ్. ఈసారి కూడా ఎంఐఎం పార్టీ నుంచే. ఈ ఎన్నికల్లో గెలవకపోయినా.. 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి రాజకీయ వర్గాలను షాక్‌కు గురిచేశారు. నాటి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాగంటి గోపీనాథ్.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక 2015లో మరోసారి ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేశారు నవీన్ యాదవ్. ఆ ఎన్నికల్లోనూ ఓటమిని చవిచూశారు. ఇలాంటి ఎదురుదెబ్బలతో ఎవరైనా వెనుకడుగు వేస్తారు. 'కానీ, భయపడే కులంలో పుట్టలేదు.. భయపడే తండ్రికి పుట్టలేదు' అని చెప్పే నవీన్ యాదవ్.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నుంచి మళ్లీ బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో 18,817 ఓట్లు సాధించారు. ఆ తర్వాత 2023లో నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాడు ఆయన తీసుకున్న నిర్ణయం ఆయన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పింది. ఈ ఏడాది జూన్‌లో మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో.. జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం మాజీ మంత్రులు సహా.. మహామహులు పోటీ పడ్డారు. అన్ని అడ్డంకులను తట్టుకొని, జూబ్లీహిల్స్ టికెట్ సాధించడమే నవీన్ యాదవ్ తొలి విజయం. ఇక ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బీఆర్ఎస్ పార్టీ.. రౌడీయిజం అని విమర్శించినా, హైడ్రా బుల్డోజర్లు వస్తాయని భయపెట్టినా, రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండం అని ప్రచారం చేసినా.. నవీన్ యాదవ్ గెలుపును అవేవీ అడ్డుకోలేకపోయాయి. పదేళ్లుగా తను పడ్డ కష్టం ఫలించింది. నియోజకవర్గంపై సాధించిన పట్టు ఉపయోగపడింది. నాలుగు ఓటములు నేర్పిన పాఠాలు నవీన్ యాదవ్‌ను చివరికి విజయ తీరాలకు చేర్చాయి. ఇక సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ చాతుర్యం నవీన్ యాదవ్‌కు బాగా కలిసొచ్చింది. జూబ్లీహిల్స్‌లో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం ఓటర్లను ఆకట్టుకునేందుకు అజారుద్దీన్‌కు ఎన్నికలకు కాస్త ముందే మంత్రి పదవి కేటాయించారు. ఎంఐఎంతో సఖ్యత పెంచుకొని.. ఆ పార్టీ నుంచి అభ్యర్థిని నిలబెట్టకుండా చూడటమే కాకుండా.. ఎంఐఎం ఓటు బ్యాంకును కాంగ్రెస్‌కు మళ్లించడంలో సఫలమయ్యారు రేవంత్ రెడ్డి. కృష్ణా నగర్, యూసుఫ్‌గూడ ప్రాంతంలో ఎక్కువగా ఉండే.. సినీ కార్మికులతో మీటింగ్ పెట్టి, వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి.. ఆ ఓట్లను తిప్పుకున్నారు. మైత్రివనం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి ఓ వర్గం ఓట్లను ఆకర్షించారు. కమ్మ, కాపు వర్గాలతో మీటింగ్‌లు పెట్టించి వారి ఓట్లను తమవైపు తిప్పుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. సానుభూతిని ప్రధాన అస్త్రంగా ఎంచుకోగా.. పీజేఆర్ మృతి సమయంలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరును గుర్తుచేసి.. వారి ప్రచారాన్ని తిప్పికొట్టారు రేవంత్ రెడ్డి.

# సౌదీలో ఘోరం



గుర్తించేందుకు అక్కడి వైద్య బృందాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. మృతదేహాలను జెడ్డాలోని వివిధ వైద్య కేంద్రాలకు తరలించినట్లు అక్కడి సమాచారం. వివిధ సంస్థల ద్వారా 54 మంది హైదరాబాద్ నుంచి తొమ్మిదో తేదీన బయలుదేరారు. వారిలో కొందరు మక్కాలోనే ఆగిపోగా, మరో నలుగురు వేరే వాహనంలో మదీనా చేరుకున్నారు. 46 మంది బస్సులో ప్రయాణిస్తుండగా ఈ విషాదం జరిగింది. మదీనా చేరడానికి కొద్దిదూరంలోనే ఈ సంఘటన నమోదైంది. భారత ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని జెడ్డా, రియాద్ కార్యాలయాల ద్వారా సహాయక చర్యలు ప్రారంభించింది. బాధితుల కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్‌లు ప్రారంభించారు. అధికారులు ఆసుపత్రులు, ఘటనా స్థలాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

**దేశ నేతల సానుభూతి**

ఈ ప్రమాదంపై ప్రధాన నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల పరిస్థితిని అర్థం చేసుకుంటున్నామని, అవసరమైన సహాయం అందిస్తామని ప్రకటించారు. విదేశాంగ, మైనారిటీ శాఖలు స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించింది. సమన్వయం కోసం ప్రత్యేక ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపేందుకు చర్యలు తీసుకుంది. ఢిల్లీలోని రాష్ట్ర భవన్, హైదరాబాద్‌లోని సచివాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి సంబంధిత వివరాలు అందిస్తున్నారు.

**అంత్యక్రియలపై పరిశీలన**

స్థానిక సంప్రదాయాల మేరకు అక్కడే ఖననం చేసే అవకాశాలను రాయబారి కార్యాలయాలు పరిశీలిస్తున్నాయి. కుటుంబ సభ్యుల్లో ఇద్దరిని అక్కడికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను కూడా చూడుతున్నారు.

**హజ్ మార్గాల్లో తరచూ ప్రమాదాలు**

సౌదీ హైవేల్లో హజ్, ఉమ్రా కాలాల్లో వాహన రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతుంటాయని గత చరిత్ర చూపుతోంది. కొద్ది సంవత్సరాల కింద కూడా ఇలాంటి బస్సు ప్రమాదాల్లో అనేక ప్రాణనష్టాలు నమోదయ్యాయి.

# ఐబొమ్మ నిలిపివేతతో పైరసీ, బెట్టింగ్ ముఠాలకు చెక్

## ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టుతో గుట్టు రట్టయిన అక్రమ జాలం

**పైరసీ వేదికల ద్వారా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం, వినియోగదారుల మోసం బయటపడింది**

**50 లక్షల యూజర్ల డేటా దుర్వినియోగ అవకాశంపై పోలీసులు హెచ్చరిక**

**ఐబొమ్మ-బప్పం టీవీతో పాటు 65 వెబ్‌సైట్లను పూర్తిగా బ్లాక్ చేసిన సైబర్ యూనిట్**

**కొత్తగా విడుదలయ్యే సినిమాలు గంటల్లో ఆన్‌లైన్‌లో పెట్టిన టెక్నికల్ నెట్వర్క్ ధ్వంసం**



హైదరాబాద్ సిటీ : చలనచిత్ర రంగానికే కాకుండా సమాజానికీ గణనీయమైన నష్టాన్ని కలిగించిన ఐబొమ్మ వెబ్‌డొమైన్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసిన విషయాన్ని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. సరికొత్త సినిమాలను అక్రమంగా అప్‌లోడ్ చేయడంతో పాటు బెట్టింగ్ అప్లికేషన్‌ల ప్రాచుర్యానికి వేదికగా ఈ సైటును ఉపయోగించినట్లు తెలిపారు. సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, దర్శకుడు రాజమౌళి, నిర్మాతలు దిల్‌రాజు, సురేష్ బాబు పాల్గొన్న సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఇమ్మడి రవిపై సమాచార సాంకేతిక చట్టం, కాపీరైట్ నిబంధనలు, అలాగే బీఎన్‌ఎసి విభాగాల కింద నాలుగు కేసులు నమోదు చేశారు. రవికి వేలాది పైరేటెడ్ చిత్రాలు ఉన్నాయని, పాత క్లాసిక్స్ నుంచి తాజా విడుదలల వరకు అన్ని రకాల సినిమాలను దొంగసర్వర్లలో దాచినట్లు చెప్పారు. ఈ చర్యల ద్వారా అతడు సుమారు 20 కోట్లు సంపాదించాడని, అందులో 3 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అక్రమ బెట్టింగ్ వేదికలైన 1విన్, 1ఎక్స్‌బెట్ వంటి ప్లాట్‌ఫారమ్‌లకు ఐబొమ్మ ద్వారా లక్షలాది వినియోగదారులను మళ్లించారని, వారి వ్యక్తిగత వివరాలు సైబర్ దుండగుల చేతిలో పడే ప్రమాదం ఉన్నట్లు తెలిపారు. మొత్తం 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల సమాచారం ఈ నెట్వర్క్ వద్ద ఉండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ డేటా ఎవరికి వెళ్లిందో తెలుసుకునేందుకు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తాజా టెక్నాలజీ వాడకం ద్వారా ఉదయం థియేటర్లలో విడుదలైన సినిమాను అదే రోజు సాయంత్రం ఐబొమ్మలో పెడుతున్నాడని వివరించారు. రవితోపాటు దుద్దెల శివాజీ, సురస్ల ప్రశాంత్‌లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పైరసీ సినిమా వెబ్‌సైట్లైన ఐబొమ్మ, బప్పం టీవీ చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్నాయని, థియేటర్ కెమెరాలు, ఓటిటి స్క్రీన్ రికార్డింగ్ ద్వారా వేలాది వీడియోలను అప్‌లోడ్ చేశారని తెలిపారు. అక్రమ కంటెంట్ ఉన్న ఈ రెండు పోర్టల్స్‌ను పూర్తిగా నిలిపివేసినట్లు ప్రకటించారు. ఈ చర్యలపై సోషల్ మీడియాలో వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**'దమ్ముంటే పట్టుకోండి అన్నాడు... ఇప్పుడు ఫలితం చూశాడు' %-% సజ్జనార్**

రవికి 5 కోట్ల మంది యూజర్ల డేటాబేస్ ఉందని, బ్లాకింగ్ చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని అతడు విదేశాల నుంచి బెదిరించాడని సజ్జనార్ తెలిపారు. చివరకు అతడిని పట్టుకునేందుకు ఉపయోగించిన పోలీస్ నెట్‌వర్క్ మార్గాలను కూడా వివరించారు. అతని వద్ద లభించిన మొబైల్ పరికరాలు, ల్యాప్‌టాపులు, బ్యాంక్ పత్రాలు, డెబిట్%-%క్రెడిట్ కార్డులు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు.

# ఖైరతాబాద్ పోలింగ్‌కు రెడీ

తీసుకున్న తర్వాత దీనిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. ఈ ఊపులోనే ఉప ఎన్నికలకు వెళ్లి ఖైరతాబాద్ ను కూడా ఉప ఎన్నికల్లో గెలుచుకుని తమకు తిరుగులేదని నిరూపించుకోవాలన్న భావనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. దీంతో తెలంగాణలో మరో ఉప ఎన్నిక ఖాయమనిపిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం మరో రెండు మూడు రోజుల్లోనే తెలియనుందని సమాచారం.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ దెబ్బ

రివార్డు ఉంది. అప్పాసి నారాయణ అలియాస్ రమేష్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఎఫ్‌సిఐ ప్రాంతం స్వస్థలం. 1999 నుంచి అజ్ఞాతతంలోఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ టెక్నికల్ టీమ్ హెడ్, జమ్మూ కాశ్మీర్-వెస్ట్ పాకిస్తాన్ (జెఎన్‌డబ్ల్యూపీ) రీస్ట్రక్చరింగ్ బ్లాక్ మాజీ డివిజన్ కమిటీ సభ్యుడు. కరీంనగర్ కమిటీ మెంబర్‌గా ప్రారంభించి, డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎదిగాడు.ఇతనిపై ఐదు లక్షల రివార్డు ఉంది. ఈ ఇద్దరూ మధ్యవర్తుల ద్వారా తెలంగాణ పోలీసులతో సంప్రదింపులు ప్రారంభించారు. వారితో పాటు డివిజన్, ఏరియా కమిటీల సభ్యులు 20 మంది సరెండర్ అవుతారని అంటున్నారు. మరో సీనియర్ రాష్ట్ర కమిటీ నేత కూడా లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. పార్టీలోమిగిలిన 64 మంది మావోయిస్టులు కూడా మెయిన్‌స్ట్రీమ్‌లో చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ పెద్దపల్లి ప్రాంతానికి చెందిన మావోయిస్టు కీలక నేత కంకణాల రాజిరెడ్డి సైతం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కొద్ది నెలలుగా పెద్దపల్లి పోలీసులు ఆయన కుటుంబ సభ్యులతో సంప్రదించి, సరెండర్‌కు ప్రోత్సహిస్తున్నారు. రాజిరెడ్డి పార్టీలో కేంద్ర కమిటీ మెంబర్‌గా గుర్తింపు పొందాడు, రూ. 1 కోటి ఆయన తలకు వెల కట్టారు. సరెండ్ అయితే ప్రజాజీవితంలోకి వస్తానని తనకు పదవి ఇవ్వాలని ఆయన అడుగుతున్నట్లుగా చెబుతున్నారు. తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతోంది. 2025లో ఇప్పటికే 427 మంది లొంగిపోయారు, వీరిలో సీనియర్ నేతలు ఉన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా జీవితంలోకి రావాలని పిలుపు ఇచ్చారు. పోలీసులు ఈ సరెండర్‌లకు సంబంధించి రిహాబిలిటేషన్ ప్యాకేజీలు అందించనున్నారు.

# నెలాఖరులోగా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్

హైదరాబాద్, నవంబర్ 17, (వాయిస్ టుడే)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం జోష్‌లో ఉంది. ఈ ఉత్సాహంతో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. అయితే.. బీసీ రిజర్వేషన్ల అంశం ప్రధాన సవాలుగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. దీంతో, బీసీ రిజర్వేషన్లపై అధికారులు 50 శాతం పరిమితిలోనే ఉండేలా కొత్త నివేదికను రూపొందించారు. ఈ నిర్ణయంపై బీసీల నుంచి వ్యతిరేకత రాకుండా నాయకులకు వివరించాలని సీఎం మంత్రులకు సూచించారు. ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టునుమరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని.. మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి.. న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.ప్రస్తుత పరిణామాలు గమనిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లపై కాంగ్రెస్ పట్టును స్పష్టంగా తెలియజేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది.. ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది

## గిగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక చట్టానికి మంత్రివర్గం ఆమోదం

హైదరాబాద్: గిగ్ మరియు ప్లాట్‌ఫారం ఆధారిత కార్మికుల సంక్షేమం, భద్రతను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'తెలంగాణ ప్లాట్‌ఫారం బేస్డ్ గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్) యాక్ట్ 2025' ముసాయిదాకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెల్లడించారు. కేబినెట్ సమావేశం అనంతరం సచివాలయంలో మాట్లాడిన ఆయన, గతంలో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ బిల్లు రూపుదిద్దుకుందని తెలిపారు. ఈ చట్టం అమల్లోకి వస్తే దేశంలోనే తొలిసారిగా గిగ్ వర్కర్ల కోసం పూర్తి స్థాయి సంరక్షణ చట్టం తీసుకొచ్చిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని వివరించారు. ప్రస్తుతం తెలంగాణలో దాదాపు మూడు నుంచి నాలుగు లక్షల వరకు గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ వర్కర్లు పనిచేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది రవాణా, డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో రోజుకు 10-12 గంటలు, వారానికి 7 రోజులపాటు పని చేస్తున్నారు. ప్లాట్‌ఫాంలు వీరి ఆదాయం నుంచి 20-30 శాతం వరకు కమిషన్ తీసుకోవడంతో స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకపోవడం పెద్ద సమస్యగా ఉంది. ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని 'తెలంగాణ ప్లాట్‌ఫాం ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు'ని ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగంపై పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తుంది. ప్లాట్‌ఫాంలకు చెల్లించే మొత్తం సొమ్ములో ఒకటి నుంచి రెండు శాతం వరకు గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లిస్తారు. ఇదికాకుండా ప్రభుత్వం సిఎస్ఆర్ నిధులు, విరాళాలు, గ్రాంట్లను కూడా ఈ నిధిలో జమ చేయనుంది. చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు రియల్-టైమ్ 'వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.






# విజయవంతంగా 20వ జాతీయ కరాటే పోటీలు

హైదరాబాద్, నవంబర్ 17: జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం బషీర్ బాగ్ లోని ఎల్.బి. ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 20వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీలు విజయవంతంగా జరిగాయి. దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల నుండి 850 మంది కరాటే విద్యార్థులు, కోచ్‌లు, అథ్లెట్లు పాల్గొని పోటీలను అత్యంత ఉత్కంఠభరితంగా మార్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా అధ్యక్షతన డా. సౌమ్యా మిశ్రా ఐపీఎస్ కరెక్టే పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా మాట్లాడుతూ.. "ఇలాంటి జాతీయ స్థాయి కరాటే పోటీలు కేవలం క్రీడాకారుల ప్రతిభను మాత్రమే కాకుండా, ముఖ్యంగా బాలికలు మరియు మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించటంలో అపూర్వమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ రోజు సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని వారికి శారీరక శక్తి మాత్రమే కాదు, మానసిక బలం కూడా సమానంగా అవసరమని అన్నారు. స్వీయ రక్షణ ఒక నైపుణ్యం మాత్రమే కాదు, అది ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తన జీవితంలో కలిగి ఉండాల్సిన హక్కు అని పేర్కొన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ఇలాంటి శక్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అమ్మాయిలు ధైర్యంగా ముందుకు రావాలని పేర్కొన్నారు.

ప్రత్యేక అతిథులుగా హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, లయన్స్ క్లబ్ 320డి ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. విజయలక్ష్మి, తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సెన్సైలకు ఉచిత యాక్సిడెంట్ అండ్ మెడికల్ పాలసీ, బ్లేజర్లు, పాల్గొనేవారికి ఆకర్షణీయమైన టీ-షర్టులు, పారా కరాటే ఆటగాళ్లకు ఉచిత ప్రవేశం, మెడికల్ క్యాంప్ వంటి ప్రత్యేక సదుపాయాలు అందించామని తెలిపారు. అండర్ 10 వయస్సు నుండి సీనియర్ డివిజన్ వరకు గర్ల్స్ మరియు బాయ్స్ కేటగిరీల్లో కాటా, కుమిటే పోటీలు అత్యంత ప్రతిభాపూర్వకంగా జరిగాయి.

కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థుల అద్భుత మల్కామ్ ప్రదర్శన మార్చ్, పాస్ట్ నిర్వహించగా, అనంతరం ఆకర్షణీయమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి. గర్ల్స్ విభాగంలో వైష్ణవి అద్భుత ప్రతిభతో 'విజేత'గా నిలిచి ప్రేక్షకులను ఆకట్టుకోగా, బాయ్స్ విభాగంలో విశాల్ అత్యుత్తమ నైపుణ్యంతో 'విజేత'గా నిలిచి అందరి ప్రశంసలు పొందాడు.

వెటరన్ కేటగిరీలో కూడా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్లస్ 40 ఏళ్ల విభాగంలో గజల్ పాషా విజేతగా నిలిచాడు. ప్లస్ 50 ఏళ్ల విభాగంలో లక్ష్మణ్ రావు అసాధారణ ప్రదర్శన చేసి మొదటి స్థానాన్ని సాధించారు. అదేవిధంగా, వెటరన్ వెపన్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా లక్ష్మణ్ రావునే విజేతగా నిలిచి తన అనుభవం, నైపుణ్యాన్ని మరొకసారి రుజువు చేశారు. టోర్నమెంట్ మొత్తం శ్రద్ధగా, క్రమశిక్షణతో నిర్వహించబడగా, హాజరైన అతిథులు, తల్లిదండ్రులు, కోచ్‌లు జివిఆర్ కరాటే అకాడమీ నిర్వహణను అభినందించారు. యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు మరింతగా జరగాలని కోరారు.



## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మల్లికార్జున హిల్స్ కాలనీలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, నందారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై.. అయ్యప్ప పడిపూజ లో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గం ప్రజలుపై అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని అయ్యప్ప మహా పడిపూజ ఏర్పాటు చేసిన అమీన్పూర్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మరియు కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వాములకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బి పాండు, రమేష్ గౌడ్, సిఐ నరేష్, తదితరులు. అయ్యప్ప స్వాములు కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హెచ్.యం శేగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం



శేరిలింగంపల్లి, నవంబర్ 17 (వాయిస్ టుడే): కొండాపూర్ లోని ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్.యం శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలిసి కార్పొరేటర్ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ%ొ% ప్రధానోపాధ్యాయులు శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయన్నారు. 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో వెలకట్టలేని సేవలందించి, ఎలాంటి మచ్చ లేకుండా క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కించుకున్నారు. విద్యార్థులకు అందించిన సేవలకు గాను హెచ్ఎం కు ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు టీఎస్ రంగారెడ్డి అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల పి.ఆర్.టి.యు అధ్యక్షులు హనుమంతు, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పి.ఆర్.టి.యు నాయకులు శివరాజ్, అనంత్ రెడ్డి, నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల విషయంలో రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవాలి: గుజ్జ సత్యం

హైదరాబాద్, నవంబర్ 17: స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీలు)కు ఇచ్చిన 42శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, బీసీ-జేఏసీ సమన్వయకర్త గుజ్జ సత్యం అన్నారు. సోమవారం కాచిగూడ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుతం అవలంబిస్తున్న విధానం "చాలా ఆందోళనకరంగా" ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సమాజానికి ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. "2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అయ్యే 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో బిల్లును ఆమోదించిన తర్వాత కూడా, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాల కారణంగా ఏర్పడిన అడ్డంకుల కారణంగా ప్రభుత్వం దానిని అమలు చేయడంలో విఫలమైంది" అని సత్యం అన్నారు.

ప్రభుత్వం ఇప్పుడు వాగ్దానం చేసిన కేటగిరీ ఆధారిత 42శాతం కోటాకు బదులుగా "పార్టీ ఆధారిత" 50శాతం రిజర్వేషన్ మోడల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇటీవలి మీడియా నివేదికలు చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. "బీసీలకు 42శాతం రిజర్వేషన్ అనేది కేవలం ఎన్నికల హామీ మాత్రమే



కాదుబీ ఇది చారిత్రాత్మక న్యాయం మరియు సమాజం ఎదుర్కొంటున్న దశాబ్దాల రాజకీయ మరియు సామాజిక అన్యాయానికి కనీస పరిష్కారమని అన్నారు. కోర్టు స్టే ఇచ్చిన తర్వాత కూడా, ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ పరిమితిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో బలమైన కేసు వేయాలి. అలా చేయడంలో విఫలమైతే బీసీలు మళ్లీ మోసపోయారని అర్థం" అని ఆయన నొక్కి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తగ్గిపోతున్న అడుగుజాడలపై దృష్టిని ఆకర్షిస్తూ, ఇటీవలి బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ దాదాపు తుడిచిపెట్టుకు పోయిందని అన్నారు. ఉత్తర భారతదేశం అంతటా సామాజిక మద్దతును కోల్పోయిందని గుజ్జ సత్యం ఎత్తి చూపారు.

"నేడు కాంగ్రెస్ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకే పరిమితమైంది. ఇక్కడ తన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైతే, ఈ బలమైన ప్రదేశాలలో కూడా బిజెపికి తలుపులు తెరుస్తుంది. ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయం కాంగ్రెస్ విజయం కాదు, పెరుగుతున్న బిసి ప్రకటనకు చిహ్నం" అని ఆయన వ్యాఖ్యానించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చేసిన 21 బిసి వాగ్దానాలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడానికి మరియు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో బిసి రిజర్వేషన్లను చేర్చడానికి అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సంక్షోభాన్ని పరిష్కరించడానికి రాహుల్ గాంధీ వ్యక్తిగత జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "బీసీల డిమాండ్లను నెరవేర్చకపోతే, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పనిసరిగా బిసి సమాజం ఆగ్రహాన్ని ఎదుర్కొంటుంది" అని గుజ్జ సత్యం హెచ్చరించారు.

## సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి



సౌదీ అరేబియాలో చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు మృత్యువుకు లోనవ్వడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. హజ్ యాత్రలో భాగంగా మక్కా నుండి మదీనా వెళుతున్న బస్సు ప్రమాదానికి గురై 40 మందికి పైగా అకాల మృతి చెందడం,అందులో 16 మంది యాత్రీకులు తెలంగాణ వాసులు కావడం తీవ్ర బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందేలా సౌదీ ప్రభుత్వంతో సమన్వయ చర్యలు చేపట్టవలసిందిగా ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు. మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు,వారి కుటుంబసభ్యులు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## సూరారంలో ఘనంగా "అయ్యప్ప మహా పడిపూజ"

### ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్17( వాయిస్ టుడే) 129 - సూరారం డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహరసుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హరిహర సుతుడు అయ్యప్ప దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమృత రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కార్తీకమాసం వనభోజనాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 17( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఎంటి కాలనీలో కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాసం వనభోజనాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అన్ని కులాలు ఐక్యమాత్యంగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## జగతగిరిగుట్ట ఆలయ భూములను కాపాడండి

### ప్రజావాణిలో సీపీఐ నాయకుల వినతి

కుత్బుల్లాపూర్ నవంబర్ 17(వాయిస్ టుడే): సర్వే నెంబర్ 348/1 లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయనికి చెందిన భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని , కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూములు తమకు కేటాయించారని చెప్పి ప్రజలను మోసం చేసుకుంటూ అమ్ముకుంటున్నారని కావున ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని నేడు మండల రెవెన్యూ అధికారి అశోక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా గతంలో హైడ్రా కూల్చిన పలు ప్రభుత్వ భూముల్లో మళ్ళీ నిర్మాణాలు మొదలైనాయని కావున అట్టి వారి పై కూడా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ మండల నాయకులు సధనంద్, సాయిలు,కుమార్, రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సంస్థకు స్థల పరిశీలనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



కుత్బుల్లాపూర్ నవంబర్ 17( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ పరిధిలో గ్లోబల్ సంస్థకు స్థల పరిశీలనకు విచ్చేసినటు వంటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుండిగల్ గ్రామ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ ముత్యం రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 18 నవంబరు 2025

## రసాయన శాస్త్రంలో నీరజ వడగంకు పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నీరజ వడగం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'లిక్విడ్ క్రోమాటోగ్రఫీని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్ లలో చిరల్ మలినాలను వేరు చేయడం, పరిమాణాత్మక అంచనా వేయడం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నీరజ పరిశోధన ఔషధ విశ్లేషణాత్మక శాస్త్రానికి విలువైన సహకారాన్ని అందిస్తోంది. ఆమె కీలక ఔషధాలలో చిరల్ మలినాల యొక్క స్టీరియో-సెలెక్టివ్ విభజన, పరిమాణీకరణ కోసం బలమైన, స్థిరత్వాన్ని సూచించే క్రోమాటోగ్రఫీ పద్ధతులను అభివృద్ధి చేశారు. ఇది ఔషధ సూత్రీకరణలలో మెరుగైన నాణ్యత, భద్రతను నిర్ధారిస్తుంది. డాక్టర్ నీరజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు లబిస్తుంది.

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




కూకట్ పల్లి, నవంబర్ 17(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్బీ డివిజన్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అరవింద్ రెడ్డిని ఆశీర్వదించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ ప్రోత్సాహం ఉంటుందని, పార్టీ అధికారంలోకి వచ్చాక చాలామంది కార్యకర్తలకు, నాయకులకు పదవులు లభించాయని తెలిపారు. భవిష్యత్తులో కష్టపడే కార్యకర్తలకు మరిన్ని పదవులు లభిస్తాయని, వారికి నా అండదండలు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, నితీష్ గౌడ్, రాజు ముదిరాజ్, మనోజ్ కుమార్, సింగం పవన్, సాయి వర్మ, ఉపేంద్ర, నాగేశ్వరరావు, శేషు ,ఆనంద్, అంజి పాండురంగ రాజ్ కుమార్,జమీర్, నజీర్ ,షఫీ ,బషీర్, సుల్తాన్ , మోయిస్, ఇస్మాయిల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన టిఎంఆర్పిఎస్ నాయకులు

కంటోన్మెంట్ నవంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): మినిస్టర్ క్వార్టర్స్ లో అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అందెశ్రీ సంస్కరణ సభ ఏర్పాట్ల సమావేశంలో పాల్గొన్న టిఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఇటుక రాజు,కంటోన్మెంట్ టిఎంఆర్పిఎస్ నాయకులు అనంతరం మాంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎంఆర్పిఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ కంటోన్మెంట్ ఇన్చార్జి సోషల్ వర్కర్ రామారావు, రాహుల్, దయ మహేందర్, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న రమేష్ ఐ పి ఎస్ ఐ జి.

హైద్రాబాద్ (వాయిస్ టుడే):శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ స్పోర్ట్స్, లాజిస్టిక్స్ రమేష్ ఐ పీ ఎస్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.వారిని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వదించారు. స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు

## డిసెంబర్‌లో రాష్ట్ర మహాసభలు రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలు డిసెంబర్ లో జరపాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్ణయించింది. కాలపరిమితి ముగిసినందున ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ తీర్మానించింది. రాష్ట్ర మహాసభల నిర్వహణకు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానించింది. శనివారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవస్థాపక సభ్యుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో జరిగిన జిల్లాల మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలు యధావిధిగా కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. ఇప్పటివరకు మహాసభలు జరగని జిల్లాల్లో ఉన్న అన్ని పాత కమిటీలను రద్దు చేస్తూ తీర్మానించింది. త్వరలో ఆయా జిల్లాల్లో అడ్ హక్ కమిటీలు వేసి జిల్లా మహాసభలు జరపాలని, నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ స్కీం అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

### బసవ పున్నయ్య తొలగింపుకు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆమోదం

ఫెడరేషన్ ను విచ్ఛిన్నం చేసి నవతెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులను, రాష్ట్ర నాయకులను, ఫెడరేషన్ సభ్యులను తప్పుదారి పట్టిస్తూ సంఘానికి సంబంధించిన లెక్కలు చెప్పకుండా సంఘం యొక్క కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బసవ పున్నయ్యను తొలగిస్తూ రాష్ట్ర అత్యవసర సమావేశం చేసిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సభ్యత్వ రుసుము లెక్కలు చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా ఫెడరేషన్ కు వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ, సంఘాన్ని విచ్ఛినం చేసిన అతన్ని ఫెడరేషన్ నుండి శాశ్వతంగా బహిష్కరించడాన్ని సభ్యులందరూ విస్రృతస్థాయి ఏకగ్రీవంగా ఆమోదించారు. బహిష్కరణకు గురైన బసవ పున్నయ్య కు ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని సమావేశం స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఆయన కార్యక్రమాలు చేస్తే... అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలను రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించింది.

### రాష్ట్ర మహాసభల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభల నిర్వహణ,ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎనిమిది మందితో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మామిడి సోమయ్య, కో-కన్వీనర్లుగా పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎం. యాదగిరి,వల్లాల జగన్,ఆర్.వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు,కర్ర అనిల్ రెడ్డి, జి.వెంకటేశ్వర్లు ఉన్నారు. అదేవిధంగా సంఘం జాతీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు కూసం సారంగపాణి ని సమావేశం నియమించింది.

## గందరగోళంలో కైలాసగిరి కాలనీ ఎన్నికలు

### ఎన్నికలు ఆపాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు....

### మహిళలకు ప్రాతినిధ్యం ఇవ్వని కాలనీ ఎన్నికలు...

### అభివృద్ధిలో మేము మీతో పోటీ పడతామంటున్న మహిళలు...



సికింద్రాబాద్, నవంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళలూ అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న నేటి తరంలో సైతం, మహిళల్ని ఇంకా అనగదొక్కాలని చూస్తున్నారని, చట్ట సభల్లో సైతం 33% రిజర్వేషన్ కల్పించినా, మహిళలకు పూర్తి సమాన హక్కులు అందడం లేదని, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నాల్గవ డివిజన్ మహిళలు వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించడం లేదని, వెంటనే వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిలిపివేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుండి ప్రస్తుత కాలం వరకు 16 సంవత్సరాలుగా మహిళలకు వెల్ఫేర్ అసోసియేషన్ లో పదవులు కల్పించలేదని, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం లేదని చెబుతున్నారు, వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 91/2009 లో మేడ్చల్ జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అవ్వగా కాలనీ ఎన్నికలలో మహిళలకు ఆ నాటి నుండి ప్రధాన పదవులను కట్టబెట్టేది లేదంటున్న కొందరు కాలనీవాసులు. కమిటీ మెంబర్లుగా తీసుకుంటాం కానీ వారికి పదవులు మాత్రం ఇచ్చేది లేదు, కొత్త సాంప్రదాయాలు తీసుకురావద్దని అంటున్నారనీ, ప్రభుత్వం మహిళల పేరుపైన పట్టా భూములను అందివ్వగా, కొందరు కాలనీవాసులు పదవులు ఇవ్వడానికి ససేమిరా అంటున్నారనీ వాపోయారు. గతంలో కొందరు మహిళలు ముందుకు వచ్చినా కనీసం వారి నామినేషన్ తీసుకున్న దాఖలాలు లేవన్నారు. బస్తీలలో మహిళలకు బాగుండదు అనే నెపంతో అణిచివేస్తున్నారనీ, అలాంటప్పుడు బస్తీలలో వెల్ఫేర్ అసోసియేషన్లు ఎందుకు అని కాలనీ మహిళలు ప్రశ్నిస్తున్నారు. వారు చేస్తే నే సేవనా.. వారు మాత్రమే చేయాలి, కానీ మహిళలు చేయకూడదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ కాలనీ ఎలక్షన్లలో మహిళలకి ప్రాతినిధ్యం ఇవ్వనిచో మరో కాలనీ సంక్షేమ సంఘం ఏర్పాటు తథ్యం అంటున్న మహిళలు. ఇప్పటికైనా కాలనీవాసులు మహిళలకు ప్రాతినిత్యం కలిపిస్తూ కాలిని సంక్షేమంలో మహిళల పాత్ర నూ కలుపుకొని సజావుగా కాలనీ ఎలక్షన్స్ జరిపించాలని మహిళలు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారు.




## అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

### అంత్యక్రియలకు ఆర్థిక సహకారం అందించిన మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అనాథగా చివరి ప్రయాణం కూడా ఒంటరిగా అయ్యే పరిస్థితిలో ఉన్న వ్యక్తికి, తనే కుటుంబ సభ్యుడిలా మారి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు. ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని చనిపోయిన అతనికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో, ఆస్పత్రి నుండి స్వయంగా తీసుకెళ్లి, అన్ని మానవత్వ పరమైన కర్మకాండలు చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. సమాజంలో తమ పని, తమ జీవితాలకే పరిమితమైపోయే ఈ రోజుల్లో, ఇతరుల కోసం ఇలా ముందుకు వచ్చి చేయూతనిచ్చే మనుషులు చాలా అరుదు. MDR ఫౌండేషన్ చేసే సేవా భావం, కరుణ, మానవత్వం ప్రతీ ఒక్కరికి ప్రేరణ. ఇలాంటి సేవలు సమాజాన్ని మరింత మంచిదిగా

# పెన్షనర్‌ల సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తా: ఎమ్మెల్సీ కోదండరాం



సికింద్రాబాద్, నవంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో పని చేసి రైటర్డ్ అయిన ఉద్యోగస్తుల పెన్షనర్ ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారాని కృషిచేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద తెలంగాణ ప్రభుత్వపెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి చైర్మన్ కే.లక్ష్మయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం విచ్చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2024లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇప్పటి వరకు పెన్షన్లను ఇవ్వకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగస్తులకు మూడేండ్ల కాలపరిమితిని పెంచిందని గుర్తు చేశారు. దీనిలో భాగంగా 2024లో 9 వేల మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే జిపిఎ, పీఆర్‌సీ తదితర బెనిఫిట్స్ లను పొందలేకపోతున్నారని తెలిపారు. రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు డబ్బులు వస్తాయి అన్న ఆశతో అప్పులు చేశారు. అలా అప్పులు చేసి మరణించిన వారిలో 26 మంది ఉండడంతో ఈ రోజు వారి కుటుంబం రోడ్డున పడిన దుస్థితి నెలకొన్నాదన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లపై కొంతమంది బ్రోకర్లు ఆశ చూపి మేము వచ్చేలా చేసి ఇప్పిస్తామని మాయమాటలు చెప్పడంతో మోసపోతున్నారని ఉద్బోధించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దళారుల చేతిలో మోస పోకుండా నేరుగా ప్రభుత్వమే ఇచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. క్యాబినెట్ సమావేశంలో పెన్షన్ దారుల విషయాన్ని కూడా వెల్లడించాలని ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కోదండరాం విన్నవించారు. అనంతరం జేఈసీ చైర్మన్ కే.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పెన్షనర్లకు ఇవ్వవలసిన బెనిఫిట్స్ ఆగిపోయాయన్నారు. ఉద్యోగులకు డిఏ, పీఆర్సీల ఊసే లేదని, ప్రతి దానికి పోరాటం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ పెన్షన్లను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్, జనరల్ సెక్రటరీతో పాటు భరత్, సత్యనారాయణ, చంద్రమౌళి, పుల్లయ్య, సుధాకర్ రావు, భరత్ రెడ్డి, మోహన్, నారాయణ, జ్ఞానేశ్వర్, నరసరాజు, శివశరణప్ప, రమేష్, నరసింహస్వామి, సూర్యనారాయణ, ఓం ప్రకాష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్య వైఖరి కారణంగా దళిత వ్యక్తి మృతి

## హోమ్ శాఖ, ముఖ్యమంత్రిలు బాధ్యత వహించాలి....

## బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ & ధర్మ స్టూడెంట్స్ యూనియన్....



సికింద్రాబాద్, నవంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన కర్ల రాజేష్ (29) ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి యువకుడిని ఒక కేసు విషయమై నవంబర్ 4వ తారీఖున పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి 10వ తారీకు వరకు చిత్రహింసలు చేసి ఇదే రోజున చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి హుజూర్నగర్ సబ్ జైలుకు రిమాండ్ చేయడం జరిగిందని అతని ఆరోగ్యం బాగాలేదు అని తెలిసి కూడా వారి కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వకుండా రిమాండ్ కు పంపించి ఆరోగ్యం బాగాలేదని హుజూర్నగర్ హాస్పిటల్ లో చేర్చాము అని కుటుంబ సభ్యులకు తెలిపారని ఆ తర్వాత సూర్యపేట జనరల్ హాస్పిటల్ కి తీసుకువెళ్లి నా ఫలితం లేకపోవడంతో రాజేష్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో నవంబర్ 15వ తేదీ శనివారం రాత్రి 7 గంటల సమయంలో కుటుంబ సభ్యులకు మీ కుమారుడు రాజేష్ ఆరోగ్యం బాగాలేదని సూర్యాపేట హాస్పటల్ కి పిలిపించుకుని పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా,

నవంబర్ 16 తేదీన తెల్లవారుజామున మరణించడం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపారు. తన మరణం పట్ల పోలీసుల వైఖరి తోటే నా కుమారుడు మరణించారని తల్లి ఆవేదన వ్యక్తపరిచింది. నిరక్షరాసులాలైన తల్లికి అండగా విషయం తెలుసుకున్న మేడి కార్తీక్ మహారాజ్ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ %ಒ% బీసీ, ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు కర్ల రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మీడియాతో మాట్లాడుతూ...

కర్ల రాజేష్ మరణానికి ముఖ్యమంత్రి %ಒ% హోమ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,జిల్లా మెజిస్ట్రేటర్,రాజేష్ కి పూర్తి సరైన వైద్య పరీక్షలు నిర్వహించకుండా క్లియరెన్స్ ఇచ్చిన సూర్యాపేట ఏరియా హాస్పిటల్ డాక్టర్ తో పాటు రాజేష్ వైద్య పరీక్షలపై స్పష్టమైన విచారణ లేకుండా రిమాండ్ చేసిన సూర్యాపేట జిల్లా మెజిస్ట్రేటర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజేష్ మరణానికి కారణం చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి,సి.ఐ ప్రతాప్ లింగం అని అనుమానిస్తూ ... కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఆరు రోజులు చిత్రహింసలు పెట్టి ఆరోగ్యం బాగాలేదని చెప్పిన ఆస్పత్రిలో చూపించకుండా కర్ల రాజేష్ అనే దళిత మాదిగ కులానికి సంబంధించిన వ్యక్తి చావుకి కారణమైనటువంటి

సీఐ,ఎస్ఐ లను విధుల నుండి తొలగించి వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు హత్యా నేరం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితుడు కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మా సమాజ్ పార్టీ ముషీరాబాద్ మండల అధ్యక్షుడు గూడపర్తి సంతోష్ కుమార్ డి.ఎస్.యు నాయకులు మధు, పవన్ , ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తకాలు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలి

### :- యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో(వాయిస్ టుడే ప్రతినిధి) :- గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తకాలు క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలనియాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారంరోజు 4వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వక్తృత్వ, పాటల పోటీలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి, కే. సత్యనారాయణ, జిల్లా ఆడిట్ అధికారి ఎస్ వెంకట ఆదిత్య, సిపిఎం నాయకులు మాయ కృష్ణ, వల్లెపు అంజయ్య, వనం రాజు, రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, కే శ్రీధర్ , కూర శివకుమార్, అక్కినపల్లి నరసింహారావు. ఈ కార్యక్రమంలో అతిథులందరూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉపన్యాసం,పాటల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి ఉపాధ్యాయులు భగయత్ స్కూలు ఉపాధ్యాయులు. ఎం పురుషోత్తం, బీసీ గురుకుల నుండి నరసింహ శ్రీనివాస,మైనార్టీ గురుకుల నుండి బిక్షపతి, హ్యాపీ మెడోస్ స్కూల్ నుండి కె కీర్తన, ప్రెసిడెన్సీ స్కూల్ నుండి ఎం స్వర్ణలత, పాల్గొన్నారు. ఇంకా ఈ సమావేశంలో పట్టణ పుర ప్రముఖులు గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

### యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 29, ఎస్సీ వెల్ఫేర్ 4, జిల్లా పంచాయతీ 2, ఎంప్లాయిమెంట్ టీమ్, మత్స్య శాఖ, మార్కెటింగ్, ఆర్.టి.సి, చీఫ్ ప్లానింగ్ , పోలీస్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమాజం ముందు దోషులుగా ఉంచాలన్నదే ఎమ్మెల్యే శ్రీధర్ ప్రయత్నం

- తన సామాజికవర్గం కాబట్టే వామన్‌రావు కేసును సుప్రీంకోర్టుకు తీసుకుపోయిండు
- రెండేళ్లయినా మంథని మధూకర్ కేసును హైకోర్టు నుంచి బయటకు తెస్తలేదు
- రాజకీయ లబ్ది కోసమే కేసులను వాడుకుంటున్న మంథని ఎమ్మెల్యే
- చట్టం...వ్యవస్థపై నమ్మకం ఉంది... సీబీఐ విచారణను స్వాగతిస్తున్నా
- అన్ని ప్రశ్నలకు జవాబు చెప్పా... అన్ని కోణాల్లో ఆలోచించాలని కోరా
- మీడియా సంస్థలు సైతం మంథని మధూకర్ కేసుపై ప్రశ్నించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



రామగుండం (వాయిస్ టుడే): ఎప్పుడు ఓట్లు వచ్చినా ప్రజలు ఆదరిస్తున్నారని, తమను సమాజం ముందు దోషులుగా ఉంచాలనే ఆలోచనతోనే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం రామగుండం సీపీ కార్యాలయంలో సీబీఐ విచారణకు హజరైన అనంతరం మీడియాతో మాట్లాడారు. 78ఏండ్ల స్వాతంత్ర్యంలో ఒక సాధారణ కుటుంబంనుంచి వచ్చిన బీసీ బిడ్డ ఎమ్మెల్యే అయితే ఎన్ని కష్టాలు ఎదుర్కొవాలో తానే సాక్ష్యంగా నిలుస్తున్నా అన్నారు. గట్టు వామన్‌రావు తన సామాజికవర్గానికి చెందిన వారు కాబట్టే ఆ కేసును సుప్రీంకోర్టుకు తీసుకుపోయారని , అంతేకాకుండా తనతో పాటు తన భార్య పేరును పెట్టారని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని మధూకర్ కేసును తనకు , బీఆర్ఎస్ పార్టీకి అంటకట్టారని, ఆ కేసు రెండేళ్లుగా హైకోర్టులో ఉందని, ఇప్పటి వరకు ఎందుకు బయటకు రాలేదని ఆయన ప్రశ్నించారు. మంథని మధూకర్ తల్లి ఫిర్యాదు చేసిన నాటి నుంచి ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, అందుకే ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆ కేసును బయటకు తెస్తలేదన్నారు. ఆనాడు వామన్ రావు తండ్రి జరిగిన సంఘటనపై హెచ్ఎం టీవీలో మాట్లాడిన సమయంలో తన పేరు ప్రస్తావించలేదని, ఆ సమయంలో పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు పుట్ట మధు పేరు తీస్తలేదని ఎమ్మెల్యే శ్రీధర్‌కు సమాచారం అందిస్తే ఆ తర్వాత వామన్‌రావు తండ్రిని ఎమ్మెల్యే శ్రీధర్ మోటివేట్ చేసిన తర్వాత మహాటీవిలో న్యూస్‌లో వచ్చిందన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ వామన్ రావు తండ్రిని ఎలా వాడుకున్నాడో..ఎన్నిసార్లు ఎక్కడెక్కడ కలుసుకున్నారో సీబీఐకి వివరించామని తెలిపారు. చట్టం, వ్యవస్థ, న్యాయస్థానంపైన తనకు ఎంతో నమ్మకం, గౌరవం ఉందన్నారు. ఈ క్రమంలోనే సీబీఐ విచారణకు హజరయ్యానని, దీనిని స్వాగతిస్తున్నానని చెప్పారు. మా మీద రాజకీయ కక్ష కోసమే దీనిని వాడుకుంటున్నాడని, ఎప్పుడు ఎన్నికలు జరిగిన ప్రజలు మా పక్షాన ఉంటున్నారని, తక్కువ మార్జిన్‌తో ఓడిపోతున్నామని, తాము చేయబట్టే డబ్బుల సంచులు తీసుకురావాల్సి వస్తుందనే ఆలోచనతో కుట్రలు చేస్తున్నారని అన్నారు. కొడుకు తప్పు చేస్తే తండ్రికి శిక్ష ఉండదు..అలాంటిది అక్క కొడుకు తప్పు చేస్తే తనను శిక్షించాలంటూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్ సుప్రీంకోర్టుకు పోయి ఈ విధంగా హింసించడాన్ని సమాజం అర్థం చేసుకోవాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనుసరించి చట్టాలు పని చేస్తాయని బావిస్తున్నానని అన్నారు. ఆనాడు పోలీసులు ఏ విధంగా ప్రశ్నించారో అదే రీతిలో సీబీఐ అధికారులు ప్రశ్నలు వేశారని, అన్నింటికి సమాధానం చెప్పానని అన్నారు. తాను ఏం చేసినా మీడియా సంస్థలు భూతద్దంలో పెట్టి చూపిస్తాయని, మంథని మధూకర్ కేసు రెండేళ్లయినా హైకోర్టును బయటకు రాకపోవడానికి కారణం ఏంటని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఈ కేసులో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ప్రమేయం ఉందని బావించాల్సి ఉంటుందన్నారు. తాము ఈ ప్రాంతంలో అనేక సేవలు, అభివృద్ది చేశామని అలాంటి వాటిపై దృష్టిపెట్టండని అన్నారు.



## ఏఐఎస్ఎఫ్ ఓయూ 25వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

సికింద్రాబాద్, నవంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏఐఎస్ఎఫ్ ఓయూ 25వ మహాసభకు విద్యార్థి, మేధావులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో నవంబర్ 25న ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ ఆడిటోరియం లో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ మహాసభ కరపత్రాన్ని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్యార నరేష్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పట్ల పోరాడడంలో ఏఐఎస్ఎఫ్ ముందు వరుసలో నిలుస్తుందని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి ఎటువంటి కోర్స్ ఫీజు లేకుండా, ఉచిత హాస్టల్, నాణ్యమైన మెస్ సౌకర్యం కల్పించాలన్నారు. ఓయూ లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఓయూ కార్యదర్శి నెల్లి సత్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్ ఓయూ సహాయ కార్యదర్శి ఉప్పల ఉదయ్ కుమార్ నాయకులు మధు, సుమన్, దొండి రామ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్యా,వైద్యం అందించాలి: ప్రొఫెసర్ కాశీం

సికింద్రాబాద్, నవంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించేలా అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం-ప్రజల ప్రాథమిక హక్కు- ప్రభుత్వాల కనీస బాధ్యత అంశంపై సోమవారం తెలంగాణ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అధ్యక్షతన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పెద్ద బాలశిక్ష చదివిన వాళ్లకి ఉన్న విద్యా నైపుణ్యం, ప్రస్తుత విద్యా వ్యవస్థలో కనిపించడం లేదన్నారు. డిగ్రీ పట్టాలు ఇస్తే సరిపోదని విద్యలో నైపుణ్యం నేర్పించాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించిన వాళ్లు కూడా స్కిల్ లేని కారణంగా చిన్నచిన్న ఉద్యోగాలకు పోటీపడుతున్నారని గుర్తు చేశారు. పేజీలు చదువుతూ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. కొత్తతరం విద్యార్థులతో పాటు కొత్త విషయాలపై ప్రొఫెసర్లు కూడా అప్డేట్ కావాలన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ విద్యాసంస్థలలో అందడం లేదన్నారు. ఉన్నత విద్యకు బడ్జెట్ కేటాయింపులలో కోతలు పెడుతున్నారని కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీన పడుతుందన్నారు. ప్రైవేటు విద్యా వ్యవస్థను కట్టడి చేయకపోతే ప్రభుత్వ విద్య వ్యవస్థ రానున్న రోజుల్లో నిలబడలేదు అన్నారు. ఓయూ అభివృద్ధికి రూ, 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి, ఉద్యోగాలను భర్తీ చేస్తే రానున్న రోజుల్లో ఉస్మానియా యూనివర్సిటీ ఉన్నత విద్యా నైపుణ్యాలను అందిస్తుందన్నారు. సమావేశంలో ఎంవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రెడ్డి, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, తెలంగాణ డాక్టర్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజీవ్, డాక్టర్ చెరుకు సుధాకర్, తెలంగాణ యువజన సంఘం ఓయూ అధ్యక్షులు దాసరి శశాంకర్, రాష్ట్ర కోఆర్డినేటర్ సత్యనారాయణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యువరాణి, రాజు, విప్లవ్ కుమార్, రాజ్ కుమార్, సురేష్ నాయక్, సందీప్, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానంలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆలయ ఈఓ వెంకట్రావు

హైదరాబాద్ (వాయిస్ టుడే):శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్ట సోమవారము ఆలయ ఈఓ వెంకట్రావు వివిధ విభాగాలలో తనిఖీలు నిర్వహించియున్నారు:



**గోశాల తనిఖీ :** కార్యనిర్వహణాధికారి గోశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గోమాతల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, పశువైద్యుడు క్రమం తప్పకుండా గోమాతల ఆరోగ్య పరిశీలన నిర్వహించుటకు చర్యలు గైకొనుటకు సంబంధిత అధికారులను ఆదేశించియున్నారు. రికార్డులను పరిశీలించడం తో పాటు గోశాల నిర్వహణను సమీక్షించారు.

**వ్రత మండపం తనిఖీ :** కార్యనిర్వహణాధికారి వ్రత మండపాన్ని సందర్శించి అక్కడ పూజలు చేస్తున్న భక్తులతో అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.

అదేవిధంగా, వ్రత మండపం వద్ద ఉన్న దుకాణాన్ని కూడా తనిఖీ చేసి, వస్తువులను నిర్ణీత ధరలకు విక్రయించాలని, తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కఠినమైన సూచనలు జారీ చేశారు.శివాలయంలో ప్రసాద వితరణ సోమవారం సందర్భంగా ఇటీవల ప్రారంభించిన శివాలయంలోని ప్రసాద వితరణను కార్యనిర్వాహణాధికారి పరిశీలించి భక్తులతో మాట్లాడారు. శివాలయంలో ప్రసాదం అందిస్తున్న విధానంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు ప్రసాదం నాణ్యత మరియు పరిమాణాన్ని మరింత మెరుగుపరచాలని కార్యనిర్వాహణాధికారి సిబ్బందిని ఆదేశించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 18 నవంబరు 2025



భువనగిరి పట్టణంలో జగదేవపూర్ చౌరస్తా లో రోడ్ల పనుల విస్తరణ కు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, డిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి)

## తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి) :- తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం నెలపట్ల గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.. తేమశాతం వచ్చిన ధాన్యం ఆరోజు కొనుగోలు చేయాలని అన్నారు . కేంద్రాల్లో ఉన్న ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఆలస్యం చేయకూడదు అన్నారు. సరిపడా లారీలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లారీల సంఖ్య పెంచాలని నిర్వాహకులు అడగడంతో రోజు వారీగా వచ్చే లారీల కన్నా అదనంగా 2 లారీలు పంపించాలి అని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి) :- ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ఈసోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పూర్తి చేశారా అని అడిగి ఎప్పటికపుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసినంత వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద లారీలు ఆగుతున్నాయని , లారీల వచ్చిన వెంటనే అన్లోడ్ చేసి లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారు. అవసరమైతే అదనంగా లారీలు పంపాలని తెలిపారు. కొనుగోలు లో రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో,, రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం.

# వయోవృద్ధుల నిర్వహణ,సంక్షేమ చట్టంపై అవగాహన కార్యక్రమం

**– జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవి లత సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో తల్లితండ్రుల, వయోవృద్ధుల నిర్వహణ,సంక్షేమ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ వయోవృద్ధులు ఒంటరివారు కారని, చట్టంలో వారి సంక్షేమానికి అన్ని హక్కులు చేర్చబడ్డాయని తెలిపి, వయో వృద్ధులకు కేవలం ప్రభుత్వమే కాకుండా వారికై సేవలు అందిస్తున్న సంక్షేమ సంఘాలు, పౌరులు బాధ్యత తీసుకొని వారి హక్కులను కాపాడాలని తెలిపి, భువనగిరి , చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ అధికారులు వయోవృద్ధుల సంక్షేమ మరియు తల్లి తండ్రుల పోషణ వివాదాలను పరిష్కరించటానికి ప్రత్యేక ట్రిబ్యునల్ మరియు అప్పీల్ చేసుకోవటానికి జిల్లా కలెక్టర్ ట్రిబ్యునల్ కూడా

ఏర్పాటు చేయబడి సేవలు అందిస్తున్నట్లు తెలిపి, ప్రతీ కార్యాలయం, ఆసుపత్రి, బ్యాంకులు, దేవాలయాలలో వయో వృద్ధులకు ప్రత్యేక వసతులు కల్పించి త్వరితగతిన సేవలు అందించాలని తెలిపి, ఆశ్రమములో ఉంటున్న వయోవృద్ధులకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, భువనగిరి రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి ప్రత్యేక శాఖా పరమైన కృషితో ఆధార్ కార్డులు లేనివారికి ఇప్పించారని , వీరికి అర్హతలను అనుసరించి ప్రభుత్వ పథకాలు కూడా అందచేస్తామని తెలిపారని తెలియచేశారు మరియు న్యాయ సేవలకు సలహాలకు 15100 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. భువనగిరి రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధులకు సంబంధించిన వివాదాలను సభ్యుల అవిశ్రాంత సేవలతో ట్రిబ్యునల్ ద్వారా త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు , వయో వృద్ధులకు చట్టపరమైన సేవలు అందించటానికి జిల్లా వ్యాప్తంగా విస్తృత సేవలు అందించనున్నట్లు, ఆశ్రమములో ఆధార్ కార్డులు లేనివారికి జిల్లా పరిపాలన విభాగంతో సమన్వయం చేసుకొని అందించామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ తమ శాఖ వయో వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి పెట్టి సేవలు అందిస్తున్నట్లు మరియు సేవలను విస్తృత పరుస్తున్నట్లు తెలిపి, వయో వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్న ఆశ్రమాలు తప్పక నియమాలు పాటించాలని, వారికి కల్పించే వసతులు ఇతర ఆరోగ్యపరమైన విషయాలలో నిర్లక్ష్యం వల్లించరాదని తెలిపారు. జిల్లా మానసిక, ఆరోగ్య వైద్య అధికారి డా. ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ ఆశ్రమంలో మానసిక అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యులు సూచించిన ప్రకారం వైద్యం అందచేయాలని, జిల్లా వైద్య శాఖ నుండి వీరికి మెడికల్ క్యాంపుల ద్వారా ఉచిత సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమములో యాదాద్రి భువనగిరి జిల్లా వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశం, సభ్యులు బాలేశ్వర్, అంజయ్య, చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొని , వయో వృద్ధులకు తమ పూర్తి సేవలు అందిస్తున్నట్లు, భవిష్యత్తులో ప్రత్యేక ప్రణాళికతో సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమములో ఆశ్రమంలో ఉన్నవారికి పండ్లు పంపిణీ చేశారు.



## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మాన్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులు

కాజీపేట, వాయిస్ టుడే: ఈ నెల 23వ తేదీ నుండి 29 వరకు లక్నోలో జరగనున్న 19వ గ్రాండ్ ఫినాలే ఆఫ్ డైమండ్ జూబ్లీ జంబోరి పోటీలకు కాజీపేట ఫాతిమానగర్ లోని మాన్ ఫోర్ట్ స్కూల్ (సీబీఎస్ఇ) కి చెందిన 20మంది విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ విన్సెంట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 9 మంది విద్యార్థులు,11 మంది విద్యార్థినులు ఎంపికవ్వగా వీరికి స్కౌట్ మాస్టర్స్ ఎ.అంతోని,ఆరోగ్య స్వామి,వి.ఎలియాజర్ లు గైడ్స్ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బ్రదర్ విన్సెంట్ రెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ధైర్యాన్ని అందించి, పాఠశాలకు జాతీయస్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనార్టీ విద్యార్థులు



తొర్రూరు, నవంబర్ 17 వాయిస్ టుడే : రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు స్థానిక మైనారిటీ బాలికల గురుకులం విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల వరంగల్ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలకు విద్యార్థులు బి.దీక్ష,బి.సుస్మిత,బి.నందిని, ఎండి షరీన్,జి.రుషిత,ఎస్.కె జోహార లు హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దాంతోపాటు ఇటీవల నెల్లూరులో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన షాహిన్ మున్ని, జి. శ్రుతిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను,శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణి, ఉమలను ప్రిన్సిపాల్ పసునూరి వనజ అభినందించారు. క్రీడల్లో రాణిస్తే విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



తొర్రూరు, నవంబర్ 17 వాయిస్ టుడే : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి వెంకట్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఉదయం ఆకలితో స్టడీ అవర్స్ కు పాల్గొంటున్నారని రూ.36 వేలతో మండలంలోని నాంచారి మడూరు జెడ్పిహెచ్ఎస్, పెద్ద వంగర మండలంలోని వడ్డే కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 30 రోజులపాటు ఆల్ఫా ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద, డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, నాంచారి మడూరు పాఠశాల హెచ్ఎం లయన్ వీరన్న,వడ్డే కొత్తపల్లి పాఠశాల హెచ్ఎం లయన్ శేష వల్లి,లయన్ ఉమా రెడ్డి, లయన్ అనుపమా రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సాధించిన గిరిజన విద్యార్థికి ఆర్థిక సహాయం



తొర్రూరు, నవంబర్ 17 వాయిస్ టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ సీటు సాధించిన గిరిజన విద్యార్థిని శివానందకి డాక్టర్ రామ నరసయ్య సహకారంతో రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాలోని దస్నాపూర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన పూజ-రామేశ్వర్ కుమార్తె కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటు సాధించి వికారాబాద్ లోని మహావీర్ మెడికల్ కాలేజీలో చదువుతుందని,నిరుపేద కుటుంబంలో జన్మించి పై చదువుల కోసం వెళ్తున్న క్రమంలో ఆమె కష్టాలను గుర్తించి గిరిజన నిరుపేద విద్యార్థికి చదువుకోవడానికి సహాయం అందించాలనే ఉద్దేశంతో వికారాబాద్ 230 కిలోమీటర్ల దూరం వెళ్లి అమ్మాయికి రూ.30 వేలు రూపాయల ఆర్థిక సాయం అందించి స్టెతస్కోప్,ఆప్రాన్, బ్యాగ్స్ ను అందించి అమ్మాయిని సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు

**బాల, బాలికల విభాగంలో విజేతగా ఖమ్మం రన్నరఫ్‌గా వరంగల్, మహబూబ్ నగర్ జట్లు**



తొర్రూరు, నవంబర్ 17 వాయిస్ టుడే : మూడు రోజులపాటు రాష్ట్రంలోని పలు జట్ల నడుమ ఉత్సాహంగా, ఉత్కంఠగా కొనసాగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు ముగిసాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో 69వ అండర్%-% 19 నెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలు మండలంలోని గుర్తురు గ్రామ ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి జట్లు పాల్గొనగా హోరా హోరీగా సాగిన ఈ పోరులో బాలుర, బాలికల విభాగాల్లో ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ లో బాలుర విభాగంలో మహబూబ్ నగర్ పై ఖమ్మం 14 -15 పాయింట్లు తో విజయం సాధించింది. మూడవ స్థానానికి హైదరాబాద్, వరంగల్ జట్లు తలపడగా హైదరాబాద్ 15 -14 స్కోరుతో కైవసం చేసుకుంది.

బాలికల విభాగంలో వరంగల్ జట్టుపై ఖమ్మం 16-10 స్కోర్ తో ఆధిక్యం కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. వరంగల్ రన్నరప్ గా నిలిచింది. నిజామాబాద్ పై మెదక్ 5-9 స్కోరుతో తృతీయ స్థానం నిలబెట్టుకుంది.

అనంతరం ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో విజేతలకు ఎంఈఓ ఎం. బుచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. క్రీడలు స్నేహ సంబంధాలను మెరుగుపరచడానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని ఎంఈఓ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పొందిన సర్టిఫికెట్ విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడుతుందన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వం 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకొని అవకాశాలు పొందాలని కోరారు. విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎఫ్ ఐ పరిశీలకులు సమ్మయ్య, కోఆర్డినేటర్ పివి రమణ, ఎస్ జి ఎఫ్ ఐ సహాయకులు సిహెచ్ ఐలయ్య, పీడీలు కొప్పుల శంకర్, ప్రభాకర్, వరప్రసాద్, జిల్లా నెట్ బా ల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, చంద్రభాను, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విచారం



హనుమకొండ, వాయిస్ టుడే: సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు నిరపరాధుల ప్రాణాలు కోల్పోవడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి గురించి వస్తున్న సమాచారం మరింత కలచివేస్తోందని ఆయన అన్నారు. ప్రమాదంలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో ఉండటం హృదయాన్ని మరింత కలతపెట్టే విషయం అని నాయిని రాజేందర్ రెడ్డి విచారించారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని,బాధిత కుటుంబాలు ఈ కష్ట సమయంలో ధైర్యం కోల్పోకుండా భగవంతుడు వారి వెంట ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం



హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పిఆర్ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించారు. పిఆర్ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ పిఆర్ఓ మన్నవ మోహన కృష్ణను రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ రాష్ట్ర డిజిపి మరియు వరంగల్ సీపీ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం.రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలి

### నిర్మల్ జిల్లా మాల మహానాడు

నిర్మల్ నవంబర్ 17 ( వాయిస్ టుడే ) : మాలల రణభేరి మహా సభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు అన్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘ భవన్ లో మాలల రణభేరి మహాసభ వాల్ పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ ఈ నెల 23 న హైదరాబాద్ సరూర్ నగర్ మైదానం లో జరిగే మాలల రణభేరి మహాసభ నీ జిల్లా లోని మాల మహానాడు నాయకులు సంఘ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు, జిల్లా కన్వీనర్ కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ వర్గీకరణ వలన మాల సమాజం విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతుందని అందుకు మాలలు అందరూ సభకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. నాయకులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జె. లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు డి. రాములు, నిర్మల్ బుద్ధ విహార కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ సానే, మహిపాల్ ప్రభుదాస్, పురుషోత్తం, బోర శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, బోర శ్రీధర్, రావుల గంగన్న, అనంతరావు దుర్గే తదితర మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## భగ్గు మంటున్న కూరగాయలు ధరలు

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం, నవంబర్ 17: ఝరాసంగం మండల కేంద్రమైన సోమవారం రోజున వారాంతపు ఝరాసంగం మార్కెట్లో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి కార్తీక మాసం కావడం నాన్ వెజ్ వాడకం తగ్గింది. పంట దిగుబడి కూడా తగ్గడంతో ధరలు విపరీతంగా పెరిగాయి సాధారణంగా నవంబర్ నెల నుంచి కూరగాయల పంట దిగుబడి పెరుగుతోంది. దీంతో ధరలు కూడా నిలకడగా ఉంటాయి తుఫాన్ ఎఫెక్ట్ వల్ల కూరగాయల దిగుబడి పడిపోయింది. ప్రస్తుతం మహారాష్ట్ర నుండి పట్టణానికి కూరగాయలు దిగుమతి అవుతున్నాయి . రావాణ ఖర్చులు. పెరగడంతో రేట్లు కూడా పెరిగాయి. జహీరాబాద్ నుండి వారాంతపు ఝరాసంగం సోమవారం రోజున. సంతలో ధరలు ఇలా ఉన్నాయి. టమాట కిలో రూ. 50. బిన్నీస్. బీరకాయ. చిక్కుడు. వంకాయ. కాకరకాయ. గోబీ. క్యారెట్. బెండకాయ. కిలో రూ. 100. పలికింది. ఆకుకూరలు కూడా భారీగా పెరిగాయి. సొరకాయ ఒక్కటి రూపాలు 40. ఉల్లిగడ్డ కిలో.రూ. 25. పచ్చిమిర్చి. కిలో.రూ. 100. కొత్తిమీర కట్ట పది రూపాయలు. ఒక్కొకటి చొప్పున పలికింది. పెరిగిన ధరలతో. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రూ. 500. తీసుకువెళ్లిన బస్తా నిండి కూరగాయలు రావడంలేదని వాపోయారు.

# కాంగ్రెస్ పాలనలో రైతును ఆత్మహత్యలకు గురిచేస్తోంది

**రైతుబీమాకు రాంరాం..**
**రైతుబంధుకు ఎగనామం..**

**మంత్రులు కిషన్ రెడ్డి, తుమ్మల రాజీనామా చేయాలి**

**జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఏమిచేస్తున్నారు??**

**నేడు మాజీమంత్రి హరీష్ రావు ఎనమాముల మార్కెట్ సందర్శన**

**మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్,గండ్ర,తాటికొండ రాజయ్య..**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతును రాజును చేస్తే కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఆత్మహత్యలకు గురిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారును కనీసం రైతన్నల పంటలు కొనుగోళ్లు చేయలేని దుస్థితిలో ఉందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ తాటికొండ రాజయ్య,గండ్ర వెంకటరమణా రెడ్డి లతో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రైతుకు సాగునీరు, రైతుబంధు, ఉచిత విద్యుత్, గోదాముల నిర్మాణం కేసీఆర్ ప్రభుత్వం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగాలం రైతు కష్టపడి పండించిన పంటను కోనుగోలు చేయక నీళ్లపాలు చేసి రైతును కన్నీళ్లలో ముంచుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుకు సాయంగా రైతుబంధు పేరుతో ఎకరానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి ఆదుకుంటే ఎకరాకి 15 వేల ఆర్థిక సాయం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలున్న రెండు సార్లు మాత్రమే రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకొందని విమర్శించారు. నాడు 24 గంటల ఉచిత విద్యుత్ రైతులకు అందితే నేడు కనీసం 12 గంటల కరెంటు కూడా రైతులకు అందడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబీమాకు రాంరాం చెప్పి రైతుబంధుకు ఎగనామం పెట్టి రైతులను పంట కొనుగోళ్లు చేయక ఆగమాగం చేస్తోందని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ రైతు ఆత్మహత్యలకు కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలు, ఆ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అని అన్నారు. ఈ రాష్ట్రంలో 70 శాతం ఉన్న రైతాంగం కోసం నాడు కేసీఆర్ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కోట్లాది క్వింటాళ్ల దిగుబడి వచ్చేలా చేశారని,లక్షలాది ఎకరాలకు నీరందించారని,వేలల్లో ఉన్న రైతు ఆత్మహత్యలను అరికట్టారని,వందాలాది రైతు సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వందలాది మంది రైతులు ఆత్మహత్మలు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. లక్షలాది ఎకరాల్లో పంట నష్టాలు,కోట్లాది రూపాయలు రైతులు నష్టపోతున్నారని వినయ్ భాస్కర్ వివరించారు. పత్తి రైతులు సంక్షోభంలో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మొంథా తుఫాన్ కారణంగా ఇప్పటికే అన్ని వర్గాల రైతులు నష్టపోయారని స్పష్టం చేశారు. కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 7 లక్షల వరకు పత్తి రైతులు ఉంటారని, పత్తి పంట దిగుబడి ఇప్పుడిప్పుడే మొదలవుతుంటే కొనమని కొర్రీలు పెడుతుంటే రైతులు నష్టపోరా అని ప్రశ్నించారు. తేమశాతం,కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్,జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులతో కొనుగోలు నిరాకరిస్తున్న సీసీఐ వైఖరిని నిరసిస్తున్నామని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు ఏం చేస్తున్నారని.. కేంద్ర సంస్థలైన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోళ్లు చేయలేమని,మిల్లర్లు కొనుగోళ్లు చేపట్టమని పది రోజులు ముందు చెప్పినా వ్యవసాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని వినయ్ భాస్కర్ అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో పత్తి పంట పండుతోంది. ఆ రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆగం చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎంపీలు ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పత్తికి క్వింటాల్‌కు 8వేల110 రూపాయల కనీస మద్దతు ధర (%మీ్రా%) ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రైతులు కేవలం 6వేల నుండి 7వేల రూపాయలు దక్కడంతో లక్షల్లో నష్టపోతున్నారని వివరించారు. ధాన్యం సరిగా కొనుగోలు చేయరు, పత్తి సరిగా కొనుగోలు చేయరు..ఈ ప్రభుత్వానికి రైతుల సంక్షేమం, దిగుబడి, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం లో చిత్తశుద్ధి లేదని వినయ్ భాస్కర్ విమర్శించారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యలను ప్రస్తావించే శక్తిలేని కేంద్రం రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను గాలికి వదిలేసి మంత్రులు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని,పత్తికి మద్దతు ధర క్వింటాకు 8110 రూపాయలు చెల్లించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఈ రోజు ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయినటువంటి వరంగల్ మార్కెట్ గాని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మార్కెట్ శాఖ అధికారికంగా విడుదలచేసిన బులిటెన్ లో ఎవరు కూడా పత్తి తీసుకురావద్దని,మేము చెప్పే వరకు పత్తి తీసుకురావద్దని చేసిన ఆదేశాలను బట్టి చూస్తే ఈ ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యధోరణి అర్థమవుతుంది. పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో వహించిన నిర్లక్ష్యం కారణం వల్ల రైతులు పత్తిని సకాలంలో అమ్మకపోవడం వల్ల అకాల వర్షాలకు పత్తి తడిచిపోయింది. ఈ రోజు కారణాలు చెప్తూ పత్తి తేమగా ఉంది,పత్తి రంగు మారింది, నాణ్యత లేదని కుంటి సాకులు చెప్తు పత్తి కొనుగోలు చేయకపోగా, రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు సమస్యలను గాలికి వదిలేసి రాజకీయాల వైపు దృష్టి పెడుతున్నారని విమర్శించారు. బీజేపీ నుండి మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు ఉన్నారు కదా వాళ్లు ఏనాడూ రైతు సమస్యల గురించి మాట్లాడలేదు, వాటిని ప్రస్తావించే శక్తి లేదు కాబట్టి ఇలాంటి మంత్రులు మన రాష్ట్రానికి అవసరమా? ఇలాంటి చేతకాని వ్యక్తులు తక్షణమే కిషన్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తక్షణమే రాజీనామా చేయాలని గండ్ర డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉన్నారు కొండా సురేఖ కానీ, సీతక్క ఉన్నారు కానీ ఏమిచేస్తున్నారు.. అదే విదంగా పార్లమెంట్ సభ్యులు అధికార పక్షంలో 8 మంది, ప్రతి పక్షంలో 8 మంది ఉన్నప్పటికీ ఏ రోజు ఇక్కడి సమస్యలను ప్రస్థావించింది లేదని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. పత్తి రైతులు గోసపడుతుంటే రేవంత్ రెడ్డి సర్కార్ మొద్దు నిద్రలో ఉందని రాజయ్య విమర్శించారు. తేమ పేరిట కొనుగోళ్లు నిరాకరించడం,ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని సీసీఐ కొత్త నిబంధనలు పెట్టడం రైతులకు తీవ్రమైన ఇబ్బంది కలిగిస్తోందని అన్నారు. ప్రైవేట్ దళారులకు అమ్మే పరిస్థితి ఏర్పడి క్వింటాకు 1300రూపాయల నష్టపోతున్న పత్తి రైతులు దోపిడీకి గురవుతున్నారని.. దీనిపై ప్రభుత్వం కనీస స్పందన చూపడం లేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని గాలికి వదిలేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి ఇప్పటికే 55 సార్లు వెళ్లి వచ్చారని, అయినా ప్రజల కోసం చేసిన పని ఏమిటో చెప్పాలని రాజయ్య ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఈరోజు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సందర్శించి పత్తి రైతులతో ప్రత్యక్ష ఇంటరాక్షన్ నిర్వహిస్తారని రాజయ్య తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి ఓరుగల్లు నుంచే ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఓటమి తమపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల తరఫున ప్రశ్నించడం కొనసాగిస్తామని తాటికొండ రాజయ్య స్పష్టం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలి

## నాలుగవ రోజుకుకు చేరిన నిరాహార నిరాహారదీక్షలు



తొర్రూరు, నవంబర్ 17 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మాణాలు పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతున్న గత ప్రభుత్వం పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించడంతోనే చిత్తుచిత్తుగా ఓడించి ప్రస్తుత ప్రభుత్వాన్ని గెలిపిస్తే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికి వాటిని చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని తక్షణమే ఎదురులేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరు మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర 4వరోజు రిలే దీక్షలకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల కమిటీ లు సంఘీభావం ప్రకటించారు. నాల్గవ రోజు దీక్షలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దర్గయ్య రిలే దీక్షల కూర్చుంటున్న ఇల్లు లేని నిరుపేదలకు మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన రిలే దీక్షలను ఉద్దేశించి దర్గయ్య మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా పేదలు ఓట్లు వేసి గెలిపించారని, పేదలు ఓట్లేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం మర్చిపోవడం దురదృష్టకరమన్నారు. ఓట్లు వేసేదాకా ఓటు మల్లన్న ఓట్లు అయిపోయినాక బోడి మల్లన్న అన్న చందంగా మన పాలకుర్తి ఎమ్మెల్యే తీరు ఉందని ఎద్దేవా చేశారు. తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన పేదలకు ఇండ్లు పంచి తన సవేల్ చిద్దశుద్ధిని చాటుకోవాలని వారు సందర్భంగా సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి పేదల ఆదరాభిమానాలు పొందాలని వారు అన్నారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే సంబంధిత అధికారులు దీక్ష శిబిరం దగ్గరికి వచ్చి ఒక స్పష్టమైన హామీ ఇచ్చి, పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంపిణీ చేయకపోతే పేదలు తిరగబడే రోజులు వస్తాయని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రిలే దీక్షలను ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి నిమ్మరసం ఇచ్చి విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ, వరలక్ష్మి, శ్రీలత, రాధా, వసంత, గద్దల మంజుల, కల్లూరి భవాని, ధర్మయ్య, కృష్ణ, నరేష్, రేవూరి శ్రీను, భరత్, ధస్తరి బాగ్య, మోతె చైతన్య, శారద, నర్కుటి సమ్మక్క, రుక్కమ్మ, ఇల్లు లేని నిరుపేద మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనహితం - మనహితం
హైదరాబాద్
మంగళవారం, 18 నవంబరు 2025

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**



వాయిస్ టుడే ,నాగార్జునసాగర్ ,నవంబర్ 17: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు,ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం నాగార్జునసాగర్ జలాశయంలో 27 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ నేపథ్యంలో ముందుగా సోమవారం 10 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశారు,ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, వారికి,జిల్లా మత్స్యశాఖ అధికారి పూల బొకే ఇచ్చి గణ స్వాగతం పలికారు,స్థానిక మత్స్యకారుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు సాలువా కప్పి ఘనంగా సన్మానించారు,ఆ తరువాత మత్స్యశాఖ అధికారులు మరియు మత్స్యకారులతో కలిసి,గంగమ్మ వడిలో పసుపు కుంకుమ పువ్వులు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆ తరువాత కృష్ణా నదిలో చేప పిల్లలను విడుదల చేశారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

మత్స్యకారుల అభివృద్ధికి తాను ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు,చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వారిఅభివృద్ధికి అండ తోడ్పడుతాయని ఆయన పేర్కొన్నారు,ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలనరు చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియపరచాలన్నారు,పంపిణీలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు,మొత్తం చేప పిల్లలు27,లక్షలు అందులో రోహు13 లక్షల 50 వేలు,కట్ల10 లక్షల80 వేలు,మిరగల రెండు లక్షల 70 వేలు,విడుదల చేస్తున్నట్లు తెలిపారు,ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ

ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా సంతోషకరం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కి ప్రభుత్వానికి,మత్స్యశాఖ అధికారులకు,సంఘ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకురి రాంబాబు,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులునాగరాజు, రామకృష్ణారెడ్డి, ఆదాస్ విక్రం,,ఓబిసి నాయకులు జంగన్న. దీకొండ వేణు, విగ్నేష్,,జిల్లా మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీను,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ అలీ,కిషోర్,రఘురామ్,మధు నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం కార్యదర్శి కందల తాతారావు,ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్,మాజీ అధ్యక్షులు కోడా అప్పారావు,కమిటీ నెంబర్ లు,సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీమంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్న టీఆర్ఎస్ నాయకులు**

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయములో హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు , పండ్లు పంపిణి చేశారు.అనంతరం స్థానిక నాయకులు మాట్లాడుతూ కెప్టెన్ లక్ష్మి కాంతారావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలన్నారు.దేశ సేవలో పాల్గొన్నారని, మంత్రిగా, ఎంపీగా తెలంగాణని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సిద్దిపేట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి భూక్యా మంగశ్రీనివాస్,హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు ఎండీ అన్వర్,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి,మరియు మాజీ ప్రజాప్రతినిధులు వై. శ్రీనివాస్,సూరంపెల్లి పరుశరాములు,భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**విద్యార్థిని ల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**

**SFI రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) రాజన్న సిరిసిల్ల జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీ రాముల సంజన అధ్యక్షత జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా SFI రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు.మహిళల విద్యార్థిని ల పైన హత్యాచారాలు మనాభంగాలు పెరిగిపోయాయని అదేవిదంగా ప్రతి నిమిషానికి మహిళ ల పై జరుగుతూనే ఉన్నాయని వాపోయారు. సంక్షేమ హాస్టల్ వసతి గృహాలో ఉన్న విద్యార్థిని లకి సానిటరీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వాలను కోరారు. ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినులకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ వసతి గృహాల్లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయకరణ చేయడం సరికాదన్నారు. అనంతరం 20 మందితో కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యుడు కడారీ శివ,నాయకులు దీక్షిత , యామిని , సన, హీనా ఫ్రెడ్రోస్, నీరజ, లావణ్య, శివాని తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలను ఎలాంటి నిబంధన లేకుండా జరపాలని ఆర్డిఓ రామ్మూర్తికి వినతి పత్రం

**సి సి ఐ కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..**

**పత్తి కొనుగోళ్ల ను ప్రభుత్వం పట్టించుకోవాలి**



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ రామ్మూర్తికి వినతిపత్రం అందిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్తి రైతులు కష్ట నష్టాలను ఓర్చుకోని అనేక పెట్టుబడులు పెట్టి కొద్ది మేర పంట చేతికి వచ్చిన పత్తి పంటను అమ్ముకుందాం అని సి సి ఐ కొనుగోలు కేంద్రానికి రైతులు వెళ్ళుతే సి సి ఐ అధికారులు అనేక నిబంధన లు పెట్టడం వలన రైతులను అనేక ఇబ్బందులు పడుతున్నారు వాతావరణం పరిస్థితిల మార్పుల వలన తేమ శాతం రావడం కష్టంగా మారుతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరోపక్క ఎకరానికి ఏడు కింటాళ్ల వరకే కొనుగోలు చేస్తాం అని నిబంధనలు పెట్టుతున్నారు అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్తాయి లో పత్తి పంటను ఆన్ లైన్ లో నమోదు చేయక పోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు హుస్నాబాద్ లో పత్తి మిల్లు లో సి సి ఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసి నెల రోజుల గడిచిన రెండు వేల కింటల్ పత్తి కుడా కొనుగోలు చేయలేదు సి సి సి అధికారులు అనేక పెట్టె నిబంధనలు పెట్టడం వలన రైతులు పత్తి ని అమ్ముకోవడానికి ఇబ్బందు లు పడడం వలన రైతుల అవసరానికి ప్రవేట్ పత్తి వ్యాపారుల దగ్గర వెళ్లి పత్తిని అమ్ముకుంటే తక్కువ ధరలు పెట్టుతు రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారు రైతులకు మేలు చేస్తున్నాం ప్రభుత్వలు గొప్పలు చెప్పుకోవడానికి తప్ప రైతులను ఆదుకొనే పరిస్థితి లేదు కనీసం ఇప్పటికై ప్రభుత్వాలు పట్టించుకోని రైతులను ఆదుకోవాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుంది ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంపల్లి పర్శరాములు అయిలేని గాల్ రెడ్డి బత్తుల మల్లయ్య పాల్గొన్నారు.




## తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లాలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. పర్షరాములు తెలిపారు. సోమవారం తంగళ్లపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డిఎల్ఎస్ఏ పి.లక్ష్మణాచారి సమన్వయంతో ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని తల్లిదండ్రులు మరియు వృద్ధాప్య సిటిజన్ల హక్కులను రక్షించడానికి ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు అందచేయడం జరిగింది. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, వృద్ధాశ్రమ కో ఆర్డినేటర్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.



## మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో భద్రాచలం రోడ్ క్రూ లాబీలో భారీ స్థాయిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్కే ఖాజా బాబా మాట్లాడుతూ రన్నింగ్ స్టాఫ్ సంక్షేమం, భద్రత, సిబ్బంది కొరత, ప్రమోషన్లు, రన్నింగ్ రూమ్‌లు, వర్కింగ్ కండిషన్ సమస్యలను పరిష్కారించాలని అన్నారు. ముఖ్యంగా కెమ్ఏ 25% పెంపు, రన్నింగ్ అలవెన్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు, రాత్రి డ్యూటీల పరిమితి, ఖాళీల భర్తీ, మహిళా సిబ్బందికి సౌకర్యాలు, హ్యాండిక్యాప్డ్ సెక్షన్ల రివ్యూ వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ పిలుపుమేరకు కార్మికులు మరింత పెద్ద స్థాయి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు కోల వెంకటేశ్వర్లు, బి పుల్లయ్య, ఓం కుమార్, సంపత్, కే శ్రీనివాస్, పవన్, రాజశేఖర్, కే నాగేశ్వరరావు రన్నింగ్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .




## ప్రభుత్వ స్థలాలను రక్షించాలి

**అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య**

**లేఅవుట్ స్థలాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలిబీ సోమిశెట్టి దశరథం**

**ప్రభుత్వ స్థలాలను గుర్తించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.**

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ నుండి తాడూర్ కి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 526 ఆక్రమణ గురవుతుంది, ఇట్టి సర్వేనెంబర్ 1984 సంవత్సరంలో అప్పటి గ్రామ పంచాయతీ లేఅవుట్ చేసి ప్లాట్లు విక్రయించారు.ప్రభుత్వానికి సంబంధించిన లేఅవుట్ స్థలాన్ని కొందరు అక్రమదారులు,రోడ్డు స్థలంలో అక్రమ భవన నిర్మాణం చేస్తున్నారని గతంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేయడం వలన భవన నిర్మాణ పనులు నిలిపివేశారు. తిరిగి మళ్లీ అక్రమ భవన నిర్మాణాలు చేపడుతున్నారు,కావున అట్టి అక్రమ నిర్మాణానికి సంబంధించిన పనులు నిలిపివేసి, ప్రభుత్వ లేఔట్ స్థలాన్ని, రోడ్డుమీద అక్రమ నిర్మాణం చేస్తున్న వారిపై విచారణ జరిపి, జిల్లా కలెక్టర్, ప్రభుత్వ లేఔట్ స్థలాలను రక్షించాలని అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర వర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం, ఎల్లయ్య,నారాయణ, మార్కండేయ, లక్ష్మయ్య, బాలరాజు, హనుమంతు అన్నారు.



## ప్రజల కలలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో సంతోషం

**సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముల్తాని**

వాయిస్ టుడే, సంగారెడ్డి జిల్లా %-% నవంబర్ 17 : ఝరాసంగం మండలంలోని మచ్నూర్ గ్రామంలో భారీ సురేఖ నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముల్తాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇల్లు రిబ్బన్ కట్ చేసి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముల్తాని మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఒక పేదవానికి సైతం ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. 2023 సర్వత్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కోసం ?5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. పేదవారి కలలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్రశుద్ధితో, పారదర్శకతతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచ్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు సాయిల్ యాదవ్, విద్యాసాగర్, బచ్చాగారి అశోక్, గుండప్ప పటేల్, మనగర్ షోలు, ప్రశాంత్, అంజయ్య, అఫ్జల్ మియా, రాజు, పెంటయ్య, మైనుద్దీన్, దశరథ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పెద్దతండ గ్రామానికి చెందిన గుగులోతు లక్ష్మి బిల్ నాయక్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా చెక్కు అందించిన కాంగ్రెస్ నాయకులకు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జూమ్లా నాయక్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్ దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్ : యార్లగడ్డ

**రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు**

**మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధి**



గన్నవరం : విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయవంతమైందని ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో రూ. 13.26 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకోగా 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో నిర్వహించి నప్పటికీ ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాల్లోనూ సమానంగా పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్తలకు దిశానిర్దేశం చేశారని వివరించారు. పవర్ సెక్టార్, డ్రోన్ రెన్యువబుల్ ఎనర్జీ, టెక్స్ టైల్ హబ్ గా రాయలసీమ, క్వాంటం, ఆక్వా, పోర్టు ఆధారిత ఇండస్ట్రియల్ హబ్ గా కోస్తా ఆంధ్ర, డాటా టెక్నాలజీ, ఏఐ సంస్థలు ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్నాయని తద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితోపాటు ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్.ఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ద్వారా అన్ని నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తద్వారా నిరుద్యోగులకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ పేర్కొన్నారు. విశాఖ సదస్సులో రూ. 13. 26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా 613 ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. సదస్సుకి ఒకరోజు ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 1.26 లక్షల ఉద్యోగాలు కల్పించేలా 35 సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్న విషయం తేటతెల్లమవుతుందన్నారు. సదస్సు తొలి రోజు రూ.28.26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 12.05 లక్షలు మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు యార్లగడ్డ వివరించారు. జగన్మోహన్ రెడ్డి వేధింపులతో భయపడి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫీచర్స్, ఏబీసీ సంస్థలు రాష్ట్రానికి తిరిగి వచ్చి పెట్టుబడులు పెడుతుండటం చంద్రబాబు పై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకానికి, కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని యార్లగడ్డ కొని యాడారు. ఐటీ శాఖ మంత్రి లోకేష్ రాష్ట్రంలోని ఐటీ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్ద సంఖ్యలో ఐటీ సంస్థలను రాష్ట్రానికి తీసు కొచ్చేందుకు కృషి చేస్తున్నారని లోకేష్ కృషి ఫలితంగా ఇప్పటికే ఐటీ సంస్థలు రాష్ట్రానికి క్యూ కట్టాయని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వ కృషి తో రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు అవడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యువతకు యార్లగడ్డ భరోసా ఇచ్చారు.

# పోక్సో కేసులో ముద్దాయికి 20సంవత్సరాల జైలు శిక్ష మరియు 10వేలు జరిమాన విధించిన విజయవాడ పోక్సో కోర్ట్

కృష్ణా జిల్లా-గన్నవరం: గత సంవత్సరం గన్నవరం మండలం, ముస్తాబాద్ గ్రామం లో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో వేగవంతగా విచారణ చేపట్టిన విజయవాడ పోక్సో కోర్ట్,కేవలం ఒక సంవత్సర కాలంలోనే విచారణను పూర్తిచేసి, సదరు కేసులో సాక్షులు వీగిపోయినప్పటికి, సదరు కేసులో దర్యాప్తు అధికారి సేకరించిన సాంకేతిక ఆధారాలను బట్టి విజయవాడ పోక్సో కోర్ట్ గౌ.జడ్జి ముద్దాయికి 20సం. రాల జైలు శిక్ష మరియు 10వేలు జరిమాన విధించటం జరిగినది. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.



# ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం సందర్శన

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వేములవాడలో పర్యటించారు.పర్యవేక్షణ బృందంలో రాధిక , శ్రీకాంత్ లు ఉన్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పరికరాలు మరియు పరిశుభ్రత తో పాటు డాక్టర్ల అందుబాటు తదితర వివరాలను సూపరిండెంట్ డా. పెంచలయ్య తో కలిసి ఆసుపత్రి లోని అన్ని వార్డులు తిరిగి వివరాలు తెలుసుకున్నారు.అందుతున్న సేవలు పరిశుభ్రతను ప్రశంసించారు. ఇందులో వీరితో పాటు డాక్టర్లు సుభాషిణి, తిరుపతి, రవీందర్ మరియు ప్రణతిలు ఇతర నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ఘనంగా మండల అధ్యక్షులు చిలుక సతీష్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-17 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువ నాయకులు చిలుక సతీష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, చిలుక సతీష్ ఆత్మీయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కేకు కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాటం తత్వం చిలుక సతీష్ దని సుల్తానాబాద్ మండలంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటే మానవతావాది అని ఇలాంటి ఉన్నత లక్షణాలు కలిగిన సతీష్ కాంగ్రెస్ పార్టీ, రానున్న కాలంలో తగిన గుర్తింపు ఇవ్వాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని, మరింత సేవ చేసే ధైర్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒర్రె అజయ్, కోదాటి కిరణ్, తొగర్రాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్, చిలుక మల్లేష్, చిలుక శ్రీనివాస్, వినయ్, కల్లేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# రాజన్న సిరిసిల్ల డ్రైవర్లకు కేటీఆర్ భరోసా

**జిల్లాలో ఉన్న ఆటో అన్నలకు రూ. 5 లక్షల ప్రమాద బీమా నేనే కడుతా**

**ఆటో అన్నలకు బాకీ పడిన రూ. 24 వేల బాకీ వెంటనే చెల్లించాలిబీ కేటీఆర్**



వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేటీఆర్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియంను తానే చెల్లిస్తానని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) సోమవారం తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఆటో డ్రైవర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉన్నదని గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, వారి సంక్షేమానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు.

**రూ. 5 లక్షల బీమాను రద్దు చేసి ఆటో అన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం**

గత కేసీఆర్ ప్రభుత్వం అసంఘటిత రంగంలోని డ్రైవర్లందరికీ, కేవలం ఆటో డ్రైవర్లకే కాకుండా, రైతు బీమా తరహాలోనే రూ. 5 లక్షల ప్రమాద బీమా (యాక్సిడెంట్ ఇన్సూరెన్స్) అమలు చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. దురదృష్టవశాత్తూ ఎవరికైనా ప్రమాదం జరిగితే ఈ బీమా ద్వారా చాలామందికి డబ్బులు అందాయని తెలిపారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోయిన అక్టోబర్ నెలలో ఈ బీమా ప్రీమియంను కట్టకపోవడంతో, ఆటో కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ. 24,000 కాంగ్రెస్ బాకీ**

ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 1,000 చొప్పున (సంవత్సరానికి రూ. 12,000) సహాయం చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే, ప్రభుత్వం ఏర్పాటై దాదాపు రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని కేటీఆర్ విమర్శించారు. "రెండేళ్లకు కలిపి ప్రతి ఆటో డ్రైవర్‌కు ప్రభుత్వం రూ. 24,000 బాకీ ఉంది. ముందు ఆ బాకీ కట్టండి అని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, 100 రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సంక్షేమ బోర్డును కూడా రెండేళ్లు అవుతున్నా ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వానికి డ్రైవర్ల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు.

**రాజన్న సిరిసిల్ల డ్రైవర్లకు వ్యక్తిగతంగా బీమా నేనే కడుతాబీ**

మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉండే ఆటో డ్రైవర్లు దాదాపు 5,000 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టడం లేదు కాబట్టి, పార్టీ తరపున వ్యక్తిగతంగా నేను కట్టిస్తాను" అని కేటీఆర్ ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**మొత్తం 149 దరఖాస్తుల రాక.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17 : రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజావాణి కి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం149దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భీమేశ్వర సదన్ ఆవరణలో జరుగుతున్న శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచన కార్యక్రమానికి విప్ హాజరయ్యారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న విస్తరణ అభివృద్ధి పనులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అధికారాలతో కలసి పరిశీలించారు.. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడ్లు, ఆలయ ప్రాంగణం,కల్యాణ కట్టలను పరిశీలించి కళ్యాణ కట్ట నిర్మాణం పై విప్ అధికారులకు పలు సూచనలు చేశారు..

**వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ బీ( ఫైల్స్ మిషన్)**

రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.. ప్రస్తుతం 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి పనులలో భాగంగా గుడి చెరువు ఆవరణను పరిశీలించి, ఫైల్ ఫౌండేషన్ వేయడానికి అవసరమైన హైడ్రాలిక్ రిగ్ (ఫైలింగ్ రిగ్) చెన్నై నుండి వేములవాడకి వచ్చిన విషయం తెలుసుకుని, ప్రభుత్వ విప్ దానిని పరిశీలించి సంబంధిత అధికారులను త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.వారి వెంట ఆలయ ఈవో రమాదేవి,ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ బ్రహ్మనగర్ శ్రీనివాస్, అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ప్రభుత్వ విప్**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన రామతిర్థపు పద్మ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం తో నేడు స్వంత ఇంటి కల సాకారం అయ్యిందని తెలిపారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




# దోమడుగు కాలుష్య వ్యతిరేకత కమిటీ వేదిక జేఏసీ

**పి సి పి అధికారులకు దొమ్మడుగు గ్రామస్తులు గట్టి హెచ్చరిక**

సంగారెడ్డి జిల్లా జిల్లాబీ నవంబర్ 17: గుమ్మడిదల మండల ప్రతినిధి దోమడుగు గ్రామ పరిధిలోని నల్లకుంట చెరువు రసాయన నీళ్లతో ఎర్రగా మారి పంట పొలాలు సాగునీరు మరియు తాగునీరు కలుషితమై చిన్న పెద్ద తేడా లేకుండా ఒక్క కుటుంబంలో ఇద్దరికీ చొప్పున చర్మ వ్యాధులకు గురవుతున్నారు కలెక్టర్ గారు వెంటనే స్పందించి కంపెనీ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా దోమడుగు కాలుష్య వ్యతిరేకత కమిటీ గ్రామస్తులు మంగయ్య బాల్రెడ్డి జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సత్తిరెడ్డి చింతల రాజు ఏ శ్రీనివాస్ మద్ది సత్తెమ్మ ఏ జయమ్మ సులోచన ఆనంద్ రెడ్డి తదితరులు కోరుచున్నారు.

# కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణం

**అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొండి.**

**కమిషనర్ కి విజ్ఞప్తి చేసిన బాధితుడు మునిగొండ సురేష్.**



**బాధితుడు మునిగొండ సురేష్**



వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 17 మేడిపల్లి : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని సర్వే నంబర్లు 6,7,8 లోని ప్లాట్ నెంబర్ 529 లో చేపట్టిన అక్రమనిర్మాణంపై చర్యలు తీసుకోవాలని బాధితుడు మునిగొండ సురేశ్ మున్సిపల్ కమిషనర్ ఏ శైలజ కి. రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.సదరు స్థలంపై కోర్టులో కొంతకాలంగా వివాదం నడుస్తోందని, ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేకాకుండా గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిపిఓ కోర్టు వివాదం ముగిసే వరకు ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దంటూ అప్పటి అధికారులను ఆదేశించిన విషయాన్ని మునిగొండ సురేశ్ వెల్లడించారు.వివాదం కోర్టులో నడుస్తుందన్న విషయాన్ని మున్సిపల్ అధికారులు పక్కన పెట్టి ఏకపక్షంగా సర్వే నంబర్లు 6,7,8లలోని ప్లాట్ నంబర్ 29లో నిర్మాణానికి అనుమతి ఇవ్వడం ఏమిటని సురేష్ ప్రశ్నించారు. ఇప్పటికైనా సదరు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కమీషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# యువతా రాజకీయాల్లోకి రా..

**నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కండి**

**సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**

**యువతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు**

**సౌదీ అరేబియా బస్సు ఘోర ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి**




కరీంనగర్, నవంబర్ 17(వాయిస్ టుడే):సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి పీడించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు.వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల నుండి నిర్వహించిన పాదయాత్రలో బండి సంజయ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు,యువత హాజరై సంజయ్ తోపాటు నడిచారు. వారందరితో కలిసి పాదయాత్ర చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు. అంతకుముందు పాదయాత్ర ఆరంభంలో టీచర్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు,ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్.దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు.పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు.ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్,మరో శ్రీలంక,మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది.ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి 'ఆపరేషన్ పోలో' (అంటే పోలీస్ యాక్షన్) పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు.దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణ,నిష్ఠ,ధైర్యం,పరిపాలనా దీక్షత ఆయనకున్న ప్రధాన లక్షణాలు.అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్దాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు,కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ లో "సర్దార్ ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉంది.సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్పూర్తిని నింపాలని మీడియాను,సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా. దేశం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా,విమర్శలు వచ్చినా వెనకడుగు వేయకుండా కఠిన నిర్ణయం తీసుకునే గుండె ధైర్యం పటేల్ సొంతం.దేశం ఫస్ట్,ఆ తరువాత వ్యక్తిగతం అనేది ఆయన తత్వం. నేటి యువతకు పటేల్ స్పూర్తిదాయకం. ఆయనలోని ఆలోచనలు, ఆశయాలను,క్రమశిక్షణ, దేశభక్తిని ఈనాటి యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సర్దార్ పటేల్ ఆశయాల సాధన కోసం నేటి యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎందుకంటే యువత తమ కెరీర్ ను కేవలం ఉద్యోగాలు, వ్యాపారాలకు,విదేశాలకు వెళ్లడానికే పరిమితం చేయడంవల్ల దేశానికి నష్టం జరుగుతోంది.ఆధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్ నెమ్మదిస్తుంది.కుటుంబ రాజకీయ నేపథ్యం పెరుగుతోంది. రాజకీయ నేతల వారసులే మళ్లీ రాజకీయ ప్రతినిధులుగా వస్తూ వారసత్వ రాజకీయాలను పెంపొందిస్తున్నారు.భవిష్యత్తులో ప్రపంచ పోటీలో భారత్ వెనుకబడే ప్రమాదముంది.ఉద్యోగాలు,స్కిల్స్ వంటి యువత ఎదుర్కొనే సమస్యలకు ఆశించిన స్థాయిలో పరిష్కారమయ్యే అవకాశాల్లేవు. యవత ప్రాతినిధ్యం లేని నవ భారతాన్ని ఊహించుకోలేం.ఇప్పటికే యువత చాలా మంది తెలిసీ తెలియక డ్రగ్స్,మద్యం,పబ్ కల్చర్ వంటి వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు.తల్లిదండ్రులకు భారమై తీరని వేదనను మిగిలిస్తున్నారు.ఆ పరిస్థితి రాకూడదంటే చురుకైన యువత రాజకీయాల్లోకి రావాలి అన్నారు.సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ఘోర ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించినట్లు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యా.అందులో 18 మంది తెలుగు వాళ్లు కూడా ఉన్నట్లు తెలిసింది.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారు.ఆ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తాం.మరణించిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నా అన్నారు.

## ప్రజావాణికి 149 దరఖాస్తులు

### అర్జీలు సకాలంలో పరిష్కరించాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17 (వాయిస్ టుడే): ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకై రంగంలోకి దిగిన సిపి. అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 17 (వాయిస్ టుడే) గోదావరిఖని: రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటుచేసిన అరైవ్ %఑% అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా సీపీ పేర్కొన్నారు. రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాల వలన ప్రజల ప్రాణల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు చర్యలకు డిజిపి చేపట్టిన "అరైవ్.. అలైవ్" కార్యక్రమం లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్ ఆర్ కె సంస్థ అధికారులతో కలిసి గోదావరిఖని బి – గెస్ట్ హౌస్ మూల మలుపు వద్ద, లిఇందారం క్రాస్ రోడ్ వద్ద బ్లాక్ స్పాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మూలమలుపు వద్ద ఏర్పాటు చేస్తున్నా ఐలాండ్ ల ఏర్పాటు డిజైన్, గతంలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, రేడియం బ్లింకర్స్, స్టడ్స్, సిసి కెమెరాల ఏర్పాటు ప్రమాద స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రోడ్డు సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి ప్రమాదాలపై క్షేత్ర స్థాయిలో బ్లాక్ స్పాట్ లను సందర్శించి, కారణాలపై సమీక్షా జరిపి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

సీపీ మాట్లాడుతూ.. మంచిర్యాల పెద్ద పెల్లి జిల్లాలలో రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని, కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత రామగుండం కమీషనరేట్ గా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని సీపీ స్పష్టం చేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17 (వాయిస్ టుడే): ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు



## ఇండోర్ స్టేడియం స్థలం పరిశీలిన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 17: బోయినపల్లి మండలం లో ఇండోర్ స్టేడియం నిర్మాణం కొరకు స్థలం మరియు అంచనాలు రూపొందించుట కొరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమవారం స్థలం పరిశీలించిన అధికారులు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి ఈ విష్ణువర్ధన్ ,తాసిల్దార్ నారాయణరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్ ,ఏఈ సాయి తేజరెడ్డి , బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ ,అక్కెనపల్లి ఉపేందర్ కన్నం మధు ఆర్ ఐ మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా దాసరి జగన్



వాయిస్ టుడే ప్రతినీదీ బోయినపల్లి నవంబర్ 17 : బోయినపల్లి గ్రామ అంబేద్కర్ సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగగా అధ్యక్షులు గా దాసరి జగన్ ఉపాధ్యక్షులు, పెగ్గర్ల, ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి, పెగ్గర్ల, తిరుపతి కోశాధికారి, అక్కేనపెల్లి, కైలాష్ గౌరవ అధ్యక్షులు, సందరగిరి, రమేష్ లను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.

## ఆగన్న ఆకస్మిక మృతిపై కవ్వంపల్లి సంతాపం

కరీంనగర్, నవంబర్ 17(వాయిస్ టుడే):ఎన్టీఆర్ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాడపు ఆగయ్య మరణంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విచారం వ్యక్తం చేశారు.రాజకీయాల్లో నైతిక విలువలు పాటించే నాయకులు అరుదని, అందులో కళ్యాణపు ఆగయ్య ఒకరని ఆయన పేర్కొన్నారు. కళ్యాడపు ఆగయ్య మృతితో ఆ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. ఆగయ్యతో తనకు మంచి అనుబంధం ఉందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు.ఎన్టీఆర్ వీరాభిమాని అయిన కళ్యాడపు ఆగయ్య ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులుగా.టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా,రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిగా,కరీంనగర్ పట్టణ అధ్యక్షునిగా,నగర అధ్యక్షునిగా, నియోజకవర్గ ఇన్చార్జిగా అనేక సేవలందించారని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

రామకృష్ణాపూర్ నవంబర్ 17 (వాయిస్ టుడే): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన ఘటన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుర్మపల్లి నివాసముంటున్న దులిశెట్టిమల్లయ్య (68) అనే రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ఈనెల 13న సాయంత్రం గద్దె రాగడి లో గల కిరణా షాప్ కు వెళ్లి పని ముగించుకొని ఎదురుగా ఉన్న మెడికల్ షాపు వైపునకు రోడ్డు దాటుతున్న క్రమంలో మందమర్రి నుండి మంచిర్యాల వైపుకు వెళుతున్న గుర్తుతెలియని వాహనం మల్లయ్యను ఢీకొట్టడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వగా మల్లయ్యను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మల్లయ్య ఈనెల 16న మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు అసిస్టెంట్ ఎస్సై రజిత కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విరాళం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17బీ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన అండెం శంకర్ రెడ్డి జ్ఞాపకార్థం, ఆయన కుమారుడు పరమేశ్వర్ రెడ్డి శ్రీ రాజరాజేశ్వరస్వామి నిత్య అన్నదాన ట్రస్టుకు లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఆలయ అధికారులు ఆదివారం రాత్రి ఈ ప్రకటన చేశారు. పర్యవేక్షకులు సంజీవరావు ఈ విరాళాన్ని స్వీకరించగా, అర్చకులు పరమేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించారు.



## వృద్దురాలి మేడలో పుస్తెల తాడు లాక్కెళ్ళిన దొంగ అరెస్ట్ రిమాండ్

**నిందుతుని వద్ద 20,150/- రూపాయలు స్వాధీనం.**

**సీసీ కెమెరాల ఆధారంగా నిందితుని అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ కి చెందిన గాదె రాణి అనే వృద్ధురాలు ఇంటిలో ఒక్కతే తలుపులు దగ్గర పెట్టుకొని పడుకొని ఉండగా సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ కి చెందిన మెరుగు భాస్కర్ అనే వ్యక్తి తేదీ15-11-2025 రోజున మధ్యాహన సమయంలో తలుపులు తీసుకిని లోనికి వచ్చి గాదె రాణి మెడలోని బంగారు పుస్తెల దొంగలించె ప్రయత్నంలో రాణి పుస్తేల తాడుని గట్టిగా పట్టుకొనగా దొంగ చేతికి పూస్తే, రెండు గుండ్లు రాగా వాటిని పట్టుకొని దొంగ పారిపోగా,రాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా రెండు బృందాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా భాస్కర్ ని తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి విచారించగా భాస్కర్ నేరం ఒప్పుకొనగా దొంగిలించిన సొత్తు అమ్ముకొని వచ్చిన డబ్బులు జల్సాలకు వాడుకోగా మిగిలిన డబ్బులు సీజ్ చేసి ఈరోజు రిమాండ్ కి.తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. విధిగా ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నియంత్రించవచ్చని,సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని ఇన్స్పెక్టర్ తెలిపారు.



## భీమన్న గుడికి భక్తుల తాకిడి

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయానికి కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి దేవుడిని దర్శించుకున్నారు. తమ మొక్కులు చెల్లించుకునేందుకు స్వామివారికి ఇష్టమైన కోడెమొక్కులతో కార్తీక దీపాలు వెలిగించి, వివిధ ప్రమాణాలు పూర్తి చేస్తూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఆలయ ఈవో ఎల్. రమాదేవి గారు, వేములవాడ పోలీస్ స్టేషన్ అధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నా క్యూలైన్లు, బారికేడ్‌లు, తాగునీటి సదుపాయాలు, పార్కింగ్ వంటి అవసరాలన్నింటిని అధికారులు సమర్థంగా నిర్వహించారు.